మనం
చిత్తూరు-నెల్లూరు-కడప
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

రాయలసీమను రతనాల సీమ చేస్తా

- పులివెందులను హార్టికల్చర్‌హబ్‌గా చేస్తాం
- రాయలసీమకు 40 టీఎంసీల నీటిని విడుదల
- ముఖ్యమంత్రి

పులివెందుల మనం బ్యూరో న్యూస్ :రాయలసీమను రతనాలసీమగా మారుస్తానని, పులివెందులను హార్టికల్చర్‌హబ్ గా మారుస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. జన్మభూమిమాఊరు కార్యక్రమంలో బుధవారం పులివెందుల నియోజకవర్గంలోని లింగాల, పులివెందులలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కడప విమానాశ్రమం నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో లింగాల మండలంలోని పార్నపల్లె వద్ద పెంచికల బసిరెడ్డి జలాశయానికి చేరుకొని గండికోట, చిత్రావతి ఎత్తిపోతల పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమం చేశారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పులివెందుల ధ్యాన్‌చంద్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రైతుబిడ్డగా రైతుల సంక్షేమంకోసం వారి బాగోగులకోసం సాగునీటిని అందించాలన్న లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం చేసి బీడు భూములను, కరువు ప్రాంతాలను సశ్యశ్యామలం చేస్తున్న ఘనత తమ ప్రభుత్వందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. నదులను అనుసంధానం చెయ్యడం ద్వారా రైతాంగానికి మేలు జరుగుతుందన్న అలోచనలు ఎందరికోవున్న వాటికి శ్రీకారం చుట్టిన ఘనత తమదేనన్నారు. సాధికారమిత్ర ద్వారా నిరుపేదలకు మేలుచేసే అవకాశాన్ని మహిళలకు కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలందరికీ మెరుగైనా వైద్యసేవలు అందేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. జన్మభూమి మనఊరు

మిగతా 2లో



మహిళలు స్వయంశక్తితో ఎదగాలి



రాయచోటి, డిసెంబర్ 3, మనం న్యూస్:మహిళలు స్వయంశక్తితో ఎదగాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పులివెందులలో జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో రాయచోటికి చెందిన 25 మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లను, 50 మందికి సైకిళ్లను అందజేశారు. వీరిని రాయచోటి నుండి మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాష పులివెందులకు జరిగిన సమావేశానికి తరలించారు. అనంతరం లబ్దిదారులకు కుట్టుమిషన్లను, సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాష, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి జమీర్‌అహమ్మద్, జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో మంత్రి అమర్‌నాథరెడ్డి

పలమనేరు, జనవరి 03, మనంన న్యూస్ః బుధవారం ఉదయం చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలం జవునిపల్లి జన్మభూమి - మా ఊరు గ్రామ సభలో మంత్రి ఎన్. అమరనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ పీఎస్ ప్రద్యుమ్న, జెసి2 చంద్రమౌళి, మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.మంత్రి ఎన్. అమరనాథ్ రెడ్డి జవునిపల్లి గ్రామ సభలో ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞను చేయించి ప్రసంగించారు.. స్పీచ్ పాయింట్స్.మన ఊరు పండుగలా జన్మభూమి- అర్హులందరికీ పథకాల లబ్ది : మంత్రి

గతంలో ప్రజల వద్దకు ప్రభుత్వం తరహాలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజల చెంతకే పంపి ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించెందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ప్రజలు జన్మభూమి-మావూరు కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకొని, సమస్యలనుఅధికారులకు వివరించి వెంటనే పరిష్కరింప చేసుకోవాలని కోరారన్నారు.రాష్ట్రంలో 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా వేల కోట్ల ఖర్చుతో ముఖ్యమంత్రి సంక్షేమ అభివ ద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో చేపటారన్నారు. గ్రామంలో 36 లక్షల ఇన్పుట్ సబ్సిడీని, రైతు రుణ మాఫీ నిధులను రైతుల బ్యాంక్ అకౌంట్స్ లో వేశామన్నారు. అధికారులు, ప్రజలు , ప్రజా ప్రతినిధులు అందరూ సమిష్టిగా ఒడిఎఫ్ సాధించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల ని మంత్రి కోరారన్నారు. అన్ని వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా ఈ నెల 11న మండ ల కేంద్రాల్లో మెగామేళ నిర్వహించి పెద్ద ఎత్తున 23వేల మందికి ప్రభు త్వ సబ్సిడీ రుణాలను పంపిణీ చేస్తామన్నారు.24 వేల కోట్లతో రైతు రుణ మాఫీ, డ్వాక్రా మహిళకు 10 వేల రూపాయల పసుపు కుంకుమ ద్వారా రుణ ఉపశమనం చేశామన్నారు.జిల్లాలో 95 కోట్ల వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు ఇచ్చామన్నారు.సాధికార మిత్రలు ప్రభుత్వానికి, ప్రజ లకు మధ్య వారధిగా ఉండాలన్నారు.చదువుతున్న బాలికలకు సైకిల్స్ ను పంపిణీ చేసామన్నారు.ఈ ఉగాది నుండి బీసీలకు చంద్రన్న పెళ్లి కానుక ఇస్తాము. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భతని అందించడానికి చర్యల ను ముఖ్యమంత్రి చేపట్టారు. యువతకు స్కిల్స్ పెంపుదల కు చర్యలు చేపట్టామన్నారు.46 లక్షల పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల బియ్యం, అడిగిన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులను, దీపం కనెక్షన్ లను అందిస్తున్నామన్నారు.గతంలో కరెంటు సరిగా ఉండేది కాదు. ఇపుడు ముఖ్యమంత్రి 4000ల కోట్ల సబ్సిడీ నిధులను ఖర్చు పెట్టి రైతులకు 7 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నారు. జిల్లాలో 600 ల కోట్లు ఖర్చు తో నీరు చెట్టు పనులు జరుగుతున్నాయన్నారు. ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఇంటా వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మాణం చేసుకుని ఈ మార్చ్ నెల లోపు జిల్లాను సంపూర్ణ ఒడిఎఫ్ గా తీర్చిదిద్దాలనిఆయన కోరారు. రూ.122 కోట్లతో పలమనేరు నియోజకవర్గ పరిధిలో 240 కిలోమీటర్ల ఆప్రోచ్ రోడ్లను వేసే ప్యాకేజీ ని ప్రభుత్వం తో మంజూరు చేయించాము. త్వరలో టెండర్లు పిలుస్తారు. వి.కోట మండలంలో కూడా రోడ్ల అభివ ద్ధికి టెండర్లు పిలుస్తున్నట్లు మంత్రి తెలిపారు.మీ వంతుగా గ్రామ ప్రజలందరూ సమిష్టిగా ఉండి జన్మభూమి స్పూర్తితో గ్రామాలను సేవా భావంతో అభివృద్ధి చేసుకోవాలని ఆయన తెలిపారు. నిన్ననే గంగవరం మండలం కల్లుపల్లి వద్ద ఒక రోడ్డు ప్రమాదంలో ఆటో ఆక్సిడెంట్ వల్ల ముగ్గురు చనిపోయారు. నేను వెంటనే సందర్శించి, బాధిత కుటుంబాలకు చంద్రన్న బీమా ద్వారా ఆర్థిక సహాయం అందించాము. అయితే అందరూ వాహన దారులు స్పీడ్ తగ్గించి, తప్పని సరిగా హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని మంత్రి కోరారు. పలమనేరు డిఎస్పీ చౌడేశ్వరి కూడా హెల్మెట్ ధరించాలని అన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రాయచోటి, జనవరి 3, మనం న్యూస్:ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మునిసిపల్ పరిధిలోని 4,5,6,7,8వ వార్డులకు సంబంధించి కొత్తపల్లె ఉర్దూ హైస్కూల్ నందు జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమిమా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీకతీతంగా ప్రలకు సంక్షేమ కార్యక్రమాలు అందించింది వైఎస్ఆర్ హయాంలోనే తెలిపారు. ఆయన హయాంలోనే రాయచోటి మునిసిపాలిటీకి నీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. పట్టణంలో ఐదు ట్యాంకులు కడితే సమస్య పరిష్కారం, అనేక ప్రతిపాదనలకు ప్రభుత్వానికి నివేదించామన్నారు. అలాగే ఋనిసిపాలిటీని అభివృద్ధి పరచాలి, చెత్త పేరుకుపోవడం వలన అనేక సమస్యలు నెలకొంటున్నాయని అధికారులు దృష్టి పెట్టి చెత్తను ఎత్తేయాలని కమిషనర్‌ను కోరుతున్నామని ఆయన తెలిపారు. ఫింగర్ ప్రింట్ సరిపోక రేషన్ లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వారిని తిప్పుకోకుండా రేషన్ ఇవ్వాలని సూచించారు. ప్రజలకు అన్నీ అందినపుడే వారు సంతోషంగా ఉంటారు, మనస్పూర్తిగా చేయాలి, ప్రజలకు ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు విడత జన్మభూమి పూర్తి చేసుకుంటే అన్ని పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ వాటికి మెరుగైన దిద్దులు దిద్ది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా సీఎం చేస్తున్నారు, రాష్ట్ర విభజన జరిగితే ఆర్థికలోటును ఎక్కడా చూపించకుండా అందరికీ సంక్షేమ కార్యక్రమాలను సీఎం చేస్తున్నారని తెలిపారు. 3 వేల పైచిలుకు ఇండ్లు మంజూరు, ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తోందన్నారు. మంచి కంపెనీ వారు కాంట్రాక్టు తీసుకొని కొన్ని సంవత్సరాల పాటు, వెయ్యి ఇండ్లు 1100 ఇండ్లు అపార్టుమెంట్ల రూపంలో ఇవ్వడం జరుగుతుంది, నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఇండ్లను అందించాలనే దృఢసంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సాయంతో సీఎం అందిస్తున్నారని తెలియజేశారు. పట్టణంలో పారిశుధ్య పరిస్థితి చాలా ఆధ్వాన్నంగా ఉంది, మునిసిపాలిటీ అధికారులు బాగా పనిచేయాలని, ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులను అందరికీ అందజేస్తోందన్నారు. అనంతరం టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వికలాంగులకు ప్రతి ఒక్కరికీ పింఛన్ వంద శాతం అందిస్తామన్నారు. రేషన్‌కార్డులు పూర్తి స్థాయిలో ఇవ్వాలని ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు. ప్రతి పేదవారికీ రేషన్‌కార్డులు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం లబ్దిదారులకు మంజూరైన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ గాజుల ఖాదర్‌బాష, మునిసిపల్ ఛైర్‌పర్సన్ నసీబున్‌ఖానమ్, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ ఇందాదుల్లా, మునిసిపల్ కమిషనర్ ప్రసాద్‌రాజు, కౌన్సిలర్లు ఆనందరెడ్డి, రశీద్, ఇర్షాద్, టీడీపీ నాయకులు పెల్ ఫరూక్, మన్నేరు రామాంజనేయులు, మహమ్మద్, మున్నా, ఖాదర్, హబీబ్, మస్తాన్, వాటర్ కిశోర్, సాయిరాంరాజు, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమను రతనాల సీమ చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో బాగంగా బుధవారం పులివెందులలోని ధ్యాన్‌చంద్ మైదానంలో జరిగిన బహిరంగ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నదుల అనుసంధానం ద్వారా అన్ని ప్రాంతాలను సశ్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులకోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. వంశధార నుంచి పెన్నాద్వారా సోమశిల ప్రాజెక్టు వరకు నీటిని మళ్లించామన్నారు. అలాగే గోదావరి నుంచి శ్రీకాకుళం క్రిష్ణాడెల్టాకు సాగునీరు అందిస్తున్నామన్నారు. అదేవిధంగా క్రిష్ణాజలాలను శ్రీశైలంకు చేర్చి అక్కడినుండి రాయలసీమలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతాన్ని సశ్యాశ్యయంల చేసేందుకు గండికోటనుండి చిత్రావతికి సాగునటిని అందిస్తున్నామన్నారు. ఐదు ఎత్తిపోతల పథకాల ద్వారా గండికోటనుండి పైడిపాళెం అక్కడినుండి చిత్రావతికి నీటిని అందిస్తున్నామని చెప్పారు. రాయలసీమలో వ్యవసాయం విభిన్నంగా ఉంటుందని అన్నారు. గండికోట ప్రాజెక్టు పూర్తియ్యేందుకు పూర్తిగా భూములు ఇచ్చిన నిర్వాసితులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు.2050 నాటికి ప్రపంచంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అత్యున్నత స్థాయిలో నిలపేందుకు అవసరమైన చర్యలను నేడు పునాదులు వేస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా బాగున్నంతమాత్రాన సరిపోదని దానితోపాటు ఆరోగ్యవంతంగా కూడా ఉండాలని అన్నారు. నిరపేదలందరికీ స్థితిమంతులతో సమానంగా వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. తాము తీసుకుంటున్న అనేక చర్యల వల్ల రాష్ట్రంలోని గర్భిణీ స్త్రీలకు అనేక రకాల మేళ్లు జరుగుతున్నాయని చెప్పారు. గ్రామలలో ఎక్కడిక్కడ స్థానిక సమస్యలపై విస్తృతస్థాయిలో చర్చలు జరగాల్సివుందని ఆయన సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో చంద్రబాబునాయుడు ఈ సందర్భంగా జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. జన్మభూమి కార్యక్రమంలో మంత్రులు ఆదినారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వర్, ప్రభుత్వం చీఫ్‌విప్ మేడా మల్లికార్జునరెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటి చైర్మెన్ ఎస్‌వీ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బీటెక్.రవి, రామసుబ్బారెడ్డి, పౌర సరఫరాల శాఖ చైర్మెన్ లింగారెడ్డి, మాజీ శాసనసభ్యులు వరదరాజులురెడ్డి, బ్రహ్మయ్య, వీరశివారెడ్డి, రమేష్‌రెడ్డి, విజయమ్మ, టీడీపీ రాయలసీమ శిక్షణా తరగతుల డైరెక్టర్ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి (వైకాపా), పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు, ఆర్జేడీ బి.ప్రతాప్‌రెడ్డి, డీటీసీ బసిరెడ్డి, పులివెందుల మార్కెట్‌యార్డు చైర్మెన్ తూగుట్ల రాఘవరెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలుంటే చెప్పు పరిష్కరిస్తా

వినవయ్యా విను ఇది రాజకీయ సభకాదు మీ సమస్యలుంటే చెప్పు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. కడప జిల్లా పులివెందులలోని ధ్యాన్‌చంధ్ మైధానంలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రికి, కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డిల మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. వేదికపై చోటుచేసుకున్న ఈ సంఘటన సమావేశానికి హాజరైన ప్రజలమద్య ఆగ్రహవేశాలకు దారి తీసింది. ముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకోవడంతో సమావేశం సాఫీగా ముగిసింది. పులివెందులలో బుధవారం ధ్యాన్‌చంద్‌మైధానంలో జన్మభూమిమాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అద్యక్షత వహించారు. సమావేశం ముగుస్తున్న సమయంలో కడప వైకాపా ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి తనకు మాట్లాడే అవకాశమివ్వాలని స్వయంగా ముఖ్యమంత్రిని కోరారు. దీంతో ఆయన మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. ఎంపీ తన ప్రసంగంలో గండికోటచిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని చెప్పారు. ప్రాజెక్టుల కోసం రూ.1100 వందల కోట్లు ఖర్చు చేసి దాదాపు 85 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశారని అన్నారు. దివంగతనేత వలనే ఈ ప్రాంతానికి ప్రాజెక్టు వచ్చిందని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ ప్రసంగం వింటున్న ముఖ్యమంత్రి ఉన్న ఫలంగా తన స్థానం నుంచి లేచి ముందుకు వచ్చి ఇది రాజకీయ వేధిక కాదని ఆగ్రహంతో స్పష్టం చేశారు. ప్రసంగిస్తానని అనుమతి కోరినప్పుడు హుందాగా తాను అవకాశమిచ్చానని అంతే గౌరవంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ ముఖ్యంమంత్రి సూచించారు. ఈ వేధిక ఎవరినో పొగిడేందుకో, ఈ ప్రాజెక్టులు తమ వల్లనే వచ్చాయని చెప్పుకొనేందుకో తాను మైకు ఇవ్వలేదని ఆవేశంతో అన్నారు. అవకాశం ఇచ్చినప్పుడే సద్వినియోగం చేసుకోవాలని, ఎవరు మాట్లాడిన సమావేశాన్ని గౌరవించాలని ఆయన సూచించారు. సాంప్రదాయంగా జరిగే ప్రభుత్వ వేధికలపై రాజకీయాలు మాట్లాడటం, ఆ వేధికను రసాబాసా చేయ్యాలనుకోవడం మంచిది కాదన్నారు. ప్రసంగిస్తానంటూ అనుమతి కోరినప్పుడు హుందాగా వ్వవహరించాలని తాను సూచించానన్నారు. వాస్తవాలు చెప్పాలనుకుంటే పులివెందుల ప్రజలకు ఎన్నో చెప్పవచ్చునని, రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అబివృద్ధి చేసేందుకు తాను నడుం బిగించానని ముఖ్యమంత్రి చెప్పారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం కంటే ముందుగా ఈ ప్రాంతానికి సాగునీటిని అందిస్తానని గతంతో హామి ఇచ్చానని ముఖ్యమంత్రి చేప్పారు. ఆ మేరకే కుప్పంకంటే రెండు నెలల ముందుగా ఈ ప్రాంత రైతాంగానికి నీటిని అందిస్తున్నానని చెప్పారు. రాయలసీమను తిరిగి రతనాల సీమ చేయ్యాలన్న సదుద్దేశ్యంతో తాను ముందుకు వెళుతున్నానని చెప్పారు. అందుకు సహకరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులకు లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఓట్లకోసం నేను ప్రస్తుతం ఈ పనులు చేయడం లేదని, ఓట్లు ఎవరికి వెయ్యాలన్న అంశం ప్రజలకే వదిలేస్తున్నానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న విషయం పులివెందుల ప్రజలకు తెలియందికాదని ముఖ్యమంత్రి చెప్పడంతో ఎంపీ అవినాష్‌రెడ్డి సభనుండి వెళ్లిపోయారు. ఒకానొక దశలో అవినాష్‌రెడ్డి ప్రసంగిస్తుండగా హాజరైన జనం మాట్లాడవద్దని తిరస్కరించారు. దీంతో చేసేదేమిలేక అవినాష్‌రెడ్డి సభనుండి వెళ్లిపోయారు.

జగన్ అన్న పాదయాత్ర విజయవంతం చేయండి

- ఈనెల 7,8 తేదిల్లో జగన్ అన్న పాదయాత్రకు తరలి రండి

బంగారుపాళ్యం,జనవరి 3, (మనం న్యూస్)ః రాష్ట్ర ప్రతిపక్ష నేత దివంగత ముఖ్యమంత్రి వెయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వెయస్ జగన్ చిత్తూరు జిల్లాలో అడుగుపెట్టి 4 రోజుల సందర్భంగా 7,8వ తేదిలలో పూతల పట్టు నియోజక వర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా పూతలపట్టు శాసన సభ్యుడు సునీల్ కుమార్, యంబి కుమార్ రాజా, మండల కన్వీనర్ రామ చంద్ర రెడ్డి, బిసి సెల్ అధ్యకుడు దొరస్వామి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు,సర్పంచ్ శరత్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యకుడు నాగరాజు, పలువురు వెసీపీ నాయకులు మండలంలోని పాలేరు గ్రామంలో జగన్ అన్న పాదయాత్ర వసు ్తన్నా సందర్భంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ...జగన్ అన్నకు మండలంలోని పలువురు కార్యకర్తలు అభిమానులు ఏకమై స్వాగతం పలకాలన్ని చర్చించుకున్నారు.అలాగే డ్వాక్రా మహిళలు, యువకులు భారీ ఎత్తున్న తరలివచ్చి 7,8 తేదిలలో 2 రెండు రోజులు జగన్ అన్నతోపాటు ఈ పాదయాత్రలో ప్గొన్నాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు వెసీపీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న వైసీపీ నాయకులు

జన్మభుమి మా ఊరు కార్యక్రమం



మాఊరు జన్మభూమి కార్యక్రమానికి హజరైన నాయకులు, ప్రజలు

బంగారుపాళ్యం, జనవరి 3,(మనం న్యూస్)ః రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ,జిల్లా, మండల ప్రజల కోసం ఎనలేని సేవలు చేసి అడిగిన నిరుపేదలకు వరాలు కురిపిస్తున్నారని మండల పరిషత్ యంపిపి యన్‌పి సుచిత్ర ప్రకాష్ మంగళవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బంగారుపాళ్యం మండలం మండలంలోని కల్లూరు పల్లి, బోడబండ్ల, నలగాంపల్లి, తిమ్మేజు పల్లి గ్రామ పంచాయితీలో చంద్రబాబు నాయుడు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఇందులో భాగంగా పెన్షన్, రేషన్‌కార్డులు, యన్‌టిఆర్ గఅహలు, నీరు, స్వచ్ఛ భారత్, 108, చంవద్ర బీమపథకంలో మరణించిన వారికి విశ్వనాథ్‌కు 5లక్షల రూపాయిలు చంద్రబీమా పథకం అందించారు.ఇందులో మంగళపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన విశ్వనాథ్‌కు వర్తించిందని అన్నారు.మంగళపల్లి గ్రామంలో సిసిరోడ్లకు గాను లక్షలు ఖర్చు పెట్టిందన్నారు.అలాగే జిలేడు పల్లి గ్రామంలో సిసి రోడ్లు, మండలంలోని యన్‌టిఆర్ గఅహలు, రేషన్‌కార్డులు 800, పెన్షన్స్ పలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు.అలాగే 5వ విడత జన్మభూమిలో సమావేశంకు ముందు చంద్రన్న చేపట్టిన ప్రతిజ్ఞను చదివి వినిపించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే= చంద్ర బాబు వరం అని ఇది గుర్తి చేసుకొని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును మరొ సారి సియం చేయాలన్ని తెలిపారు.జెడ్పీసిఓ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సేవలను గుర్తుపెట్టుకోవాలన్ని ఇందులో భాగంగా జెడ్పిసిఓ గ్రామాలో ఒక్కర అంతకు ముందు రెవెన్యూ తరపున ప్రహజలకు ఏ ఇబ్బంది రాకూండా చూస్తామని, మా అధికారులు ఎల్లవేళ్ళల ముందు ఉండి ప్రజా సమస్యలను తీర్చడమే మా ధ్యేయముగా భావించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సదాశివన్,అజయ్‌కుమార్ రెడ్డి, వెలుగు సిసిలు, ఆరోగ్య మిత్రలు, ఈఓఆర్డి, థామస్, మండల ఉపాధ్యాయుకులు జనార్ధన్ గౌడు, సింగల్ విండో డెరక్టర్ చిన్న, పలువురు సర్పంచులు శారద, సుబ్రమణ్యం పలువురు అధికారులు పాల్గొన్నారు.

మండలంలో చేపల చెరువుకు ఎప్పుడు మోక్షం

- అధికారులు పట్టించుకోరా? గతంలో కూడా చెరువులు నిండి వృధా
- లబోదిబోమన్న మండల ప్రజలు

బంగారుపాళ్యం, జనవరి 3,(మనం న్యూస్)ః మండలంలోని గత 3 నెలలకు ముందు కురిసిన వర్షాలకు చెరువులు నిండి చేపలు వేసుకోవాలంటే అధికారుల పర్మిషన్ కావాలి.ఇందులో అధికారులు మాత్రం పంచాయితీ సర్పంచులు, సెక్రటరీలు అడుగుతుంటే వారు ఇదిగో వేస్తాం, అదిగో వేస్తాం చేతులు దులిపేస్తున్నారు.గతంలో కూడా మండలంలో చెరువులు నిండి చేపలు వదలకు వఅదా అయిపోయింది.అదేవిధంగా వారివారి పంచాయితీలో అధికారులను అడిగిన ఇంత వరకు ఏ సమాధానం చెప్పక యంపిడిఓ గానీ, ఇఓఆర్డి గానీ పె అధికారుల నుండి పర్మిషన్ రాలేదనిన రోజులు లెక్కిస్తున్నారు.ఇకనెన పె అధికారులు స్పందించి ఈ చెరువుల విషయంపె చర్యలు తీసుకొవాలని ప్రజలు వాపోతున్నారు.



వృధాగా వున్న చెరువు

చిత్తూరు

సమస్యల పరిష్కారం దిశగా జన్మభూమి మాఊరు



బెరెడ్డిపల్లి ,జనవరి 3,(మనం న్యూస్)ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 5వవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి మంత్రి అమరనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హజరెయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నవ్యాంధ్ర ప్రదేశ్ దిశగా నడిపించడమే పేద ప్రజల సమస్యలను తెలుసుకొని జన్మభూమి మాఊరు కార్యక్రమం ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి పేదలకు అనేక సంక్షేమ పథకాలు , రేషన్‌కార్డులు, ఫించన్లు, మహిళా సంఘాలకు రుణాలు అందిస్తున్నట్లు వాటిని ప్రజలు స్వధినియోగం చేసుకోవాలన్నారు.అదే విధంగా పుంగనూరు రోడ్డు విస్తీరణ, నాగిరెడ్డిపల్లి తారురోడ్డు, మండలంలో బిసి భవనం, హెస్కూల్ అదనపు గదులు, కెగల్ డ్యాం ఏర్పాటు చేసి బెరెడ్డిపల్లి, వి.కోటలకు త్రాగునీటీ సమస్యను తీరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి, యంపిడిఓ రాజగోపాల్, స్పెషల్ ఆఫీసురు నిత్యానియల్, తహశీల్దార్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

5వ విడత జన్మభూమి

పలమనేరు, జనవరి 3,(మనం న్యూస్)ః 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా 7,8,9 వార్డులలో జన్మభూమిని నిర్వహించారు.మున్సిపల్ టౌన్‌ప్లాన్ సూపర్‌వెజార్ షణ్ముగం, మరియు రెవెన్యూ అధికారి రసూల్ ఖాన్, నోడల్ అధికారిగా వ్యవహరించారు.తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ ఛేయించి ప్రజల వద్ద నుండి సమస్యలను , ధరఖాస్తులను స్వీకరించారు.ఎక్కువగా రెవెన్యూ సమ్యలు ప్రజలు చెప్పుకొచ్చారు.వీధుల్లో కాలువలు సరిగ్గా లేవన్ని ప్రజలు అధికారులకు విన్నవించారు.అదే సందర్భంగా ప్రజలు వద్యాప పెన్షన్లు కావాలన్ని, ఇండ్ల పట్టాలు మంజూరు చేయాలన్ని కోరారు.నోడల్ అధికారులు మాట్లాడుతూ...వార్డు కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారులు సహకారంతో ప్రజలు కోరిన పనులన్ని త్వరలోనే ఛేస్తామని వారు ప్రజలకు హామి ఇచ్చారు.ప్రభుత్వం ఇంకను ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టనున్నదని ప్రజలు ఇంకను లబ్ది పొందుతారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.వేణుగోపా స్వామి ఆలయంలో మరియు కనకాదుర్గామ్మ ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయ్ పూలే జయంతి



పలమనేరు, జనవరి 3,(మనం న్యూస్)ః పలమనేరు పట్టణంలో యుండు శ్రీవాణీ, పద్మావతి మహిళా విద్యాసంస్థల్లో సావిత్రిభాయ్ పూలే 188వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి సంఘ అధ్యకుడు పుసాల రవి ప్గొని మాట్లాడుతూ...సావిత్రి బాయ్ పూలే మహిళలకు చేసిన సేవల గురించి వివరించారు.మహిళలు ఏ రంగంలోనైనా ముందుగా అభివృద్ధి చెందడానికి ఈమె నిదర్శనమన్నారు.అదే విధంగా ప్రిన్సి పల్ క్రిష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ...సావిత్రి భాయ్ దేశంలోనే తొలి మహిళా టీచర్‌గా పనిఛేశారని ప్రతి ఒక్క మహిళ ఈమెను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలన్ని ఆయన తెలిపారు.అన్ని రంగాలలో మహిళలు ముందంజిలో ఉన్నారని విమానాలను కూడా నడిపే స్థితి లో ఉన్నారని చంద్రుడిపె మహిళ వెళ్ళివస్తుందని, మహిళలు ధెర్య సహసాలకు మారు పేరు అని సావిత్రి భాయ్‌ని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోవాలని మరింతో ఎత్తుకు ఎదగాలన్ని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్తూరు

తిప్పారాజు సతీమణి రాజమ్మ మృతికి నివాళి



పెద్దపంజాణి,జనవరి 3,(మనం న్యూస్): మండలంలోని కొత్తవీరపల్లి గ్రామానికి చెందిన తిప్పారాజు సతీమణి రాజమ్మ మఅతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పరిశ్రమల శాఖ మంత్రి అమర నాథ రెడ్డి దంపతులు గ్రామానికి వెళ్ళి రాజమ్మ మఅతికి నివాళ్ళు అర్పించారు.అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మదనపల్లికి చెందిన డివిజనల్ పిఆర్ఓ పాల్గొన్నారు.

ఘనంగా పూలే 188వ జయంతి



పెద్దపంజాణి ,జనవరి 3,(మనం న్యూస్): మండలంలోని రాయలపేట గ్రామంలో ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్ సులోచన ఆధ్వర్యంలో సావిత్రిభాయ్ పూలే 188వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు స్వీట్లు, చాకెట్లు, పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం జనవరి 3వ తేదిని అధికారికంగా జన్మదినాన్ని నిర్వహించాలని ఎందుకంటే బ్రిటిష ప్రభుత్వ పరిపాలనలో వారికి ఎదురునిలిచిన వీర వనిత సావిత్రి బాయ్ పూలే అని ఈ రోజు దేశంలో మొట్టమదటి పేద బడుగు బలహీన వర్గాలకు ఒక బడిని స్థాపించి వారికి విద్యాబుద్దులు నేర్పిన విర వనిత అని ఉద్బోదించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ కమీటి ప్రధాన కార్యదర్శి యరబల్లి శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదాకర్, రాయలపేట స్వచ్ఛ సభ్యులు పాల్గొన్నారు.

స్కూటర్ - ఆటో ఢీ



బంగారుపాళ్యం, జనవరి 3,(మనం న్యూస్): మండలంలోని వజ్రాలపురం బోయకొండ సమీపమున ఆటో స్కూటర్ ఢీకొని ఇరువురికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.ముళబాగల్ నుండి అరగొండకు వస్తున్న స్కూటర్ ఆటోను ఢీకొని స్కూటర్‌పై ప్రయాణిస్తున్న హరి, గోపి తీవ్ర గాయాలైయ్యాయి.మేరుగైన వైద్యం కోసం ముళబాగల్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

అదుపు తప్పి ఢీకొన్న కంటైనర్

- ఈ డ్రైవర్ నిద్రమత్తులో ప్రమాదాలు చేయడమా?
- ఈ డ్రైవర్లు మద్యం త్రాగి డ్రైవింగ్ చేయడమా?

బంగారుపాళ్యం,జనవరి3,(మనంన్యూస్): జాతీయ రహదారి బంగారుపాళ్యం స్టేట్ బ్యాంకు సమీపమున మంగళవారం అర్ధరాత్రి ఈ డ్రైవర్ మద్యం మత్తులో గోడను ఢీకొనడంతో ప్రమాదానికి గురెంది.బెంగుళూరు చెన్నై జాతీయ రహదారి మీదుగా వేలాది వాహనాలు రోజురోజుకు రాత్రిపగలు వెళ్ళుతూ ఈ డ్రైవర్లు మాత్రం మద్యం మత్తులో ప్రమాదాలకు గురి చేస్తున్నారు.ఇందులో భాగంగా స్టేట్ బ్యాంకు గోడ ఢీకొనడంతో బ్యాంకు యాజమాని లబోదిబో అని నోరు కొట్టుకుంటున్నారు.ఈ ప్రమాదం అంగడిలపై, ఇండ్లపై జరిగితే ఎన్ని ప్రమాదాలు జరిగేవో అని ప్రజలు వాపోతున్నారు.ఈ ప్రమాదాలను అరికట్టడానికే పోలీసులు రోజు తిరుగుతున్నప్పటికి ప్రమాదాలు జరుగుతు న్నాయి.ఇకనైన అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలన్ని తెలిపారు.



ప్రమాదంలో ధ్వంసమైన లారీ

తెలుగు తమ్ముళ్ళకేనా జన్మభూమి కార్యక్రమం

- ప్రోటోకాల్ పాటించని అధికారులు
- అధికారులు తెలుగు తమ్ముళ్ళు ఒకేచోట కూర్చొని జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడమా?
- పంచాయితీలో ప్రజలు వాపోతున్నారు

బంగారుపాళ్యం, జనవరి 3,(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించాలన్ని అదేశాలను జారి చేసిన అధికారులు ఇందులో భాగంగా ప్రజల సమస్యలు తీర్చడానికి గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గత 2 రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఎక్కడ చూసినా తెలుగు దేశం పార్టీ తముళ్ళు ముందు అధికారులు వెనుక అబ్బా...అబ్బా...అని పంచాయితీలో డ్వాక్రా మహిళలు వాపోతున్నారు.అలాగే ఒక పంచాయితీల్లో రేషన్ కార్డులు ఒకటి, రెండు ఇస్తూ చేతులు కలిపేస్తున్నారు.ఎవరు అధికారంలో ఉండి మాట్లాడాల్లో అని అర్థంకాని పరిస్థితులు ఉన్నది.రేషన్‌కార్డులు, యన్‌టిఆర్ గఅహాలు, పెన్షన్లు, పలు సమస్యలకు అర్జీలు మాత్రం వందలాది వస్తున్నా అధికారులు మాత్రం తెలుగు తముళ్ళను చూస్తే అర్జీలకు సమాధానం చెప్పలేకపోతున్నారు.ఇందులో భాగంగా అధికారులు ఏ ఒక్క పని చేయాలన్నా భయం భయం అని వెనుతిరుగుతున్నారు.ప్రోటోకాల్ ప్రకారం యంపిపి, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, జెడ్పిసిఓ, మండల స్పెషల్ ఆఫీసరు, మండల పరిషత్ అధికారి, తహశీల్దార్, ఇతర అధికారులు ఉండగా విరిని ప్రక్కన పెట్టి తెలుగు తముళ్ళు మాత్రం ముందు కూర్చుంటున్నారు.ఈ విషయంపై పలువురు వాపోతున్నారు.ఇకనైన జన్మభూమి కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటిస్తే బాగుంటుందని మండల ప్రజలు వాపోతున్నారు.

రసాభాసగా జన్మభూమి కార్యక్రమం

- అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వివాదం



శ్రీకాళహస్తి, జనవరి 3, మనం న్యూస్: శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో కొంత సేపు గందరగోళం నెలకొంది. మున్సిపాల్టీలోని 5,6,7,8 వార్డుల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేంగా ఆరో వార్డులో జరిగిన జన్మభూమి సందరేంగా మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మిద్దెల హరి మాట్లాడుతూ గత మూడేళ్లుగా వార్డు ప్రజలు రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకుంటున్నా దరఖాస్తులు తిరస్కరిస్తున్నారని, దరఖాస్తులు తీసుకున్నట్లు రసీదులు కూడా ఇవ్వడం లేదని అసలు రసీదులు ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా ఎస్‌టి నిధులు 87 లక్షల ఒకే వార్డుకు కేటాయించారని ఆరోవార్డులో కూడా ఎస్‌టిలు ఉన్నారని ఆ వార్డుకు కూడా 25లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. మున్సిపాల్టీలో 700 మంది రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకున్నారని వాటిలో ఎన్నిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకోవడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో కొంత సేపు గందరగోళం నెలకొంది. తదుపరి స్థానికులు మాట్లాడుతూ లంక మిట్టో ఇసుక అక్రమ తవ్వకాల వలన శవాలు బయటపడుతున్నాయని, వాటిని కుక్కలు లాక్కెళుతున్నట్లు చెప్పారు. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అధికారులను నిలదీశారు. ఓ మహిళ మాట్లాడుతూ 2014 నుంచి డ్వాక్రా రుణాలకు పావలావడ్డీ వర్తిస్తుందని అధికారులు చెబుతున్నా ఇప్పటి వరకు అమలు కావడంలేదన్నారు. తాము రూపాయి వడ్డీనే కడుతున్నామని వాపోయారు. మరో వ ద్దుడు మాట్లాడుతూ తాను గుడికాడే తిని, అక్కడే పడుకుంటున్నానని తన వయసు 80 సం. అయినా ఇంత వరకు ఫించన్ రాలేదని వాపోయారు.

అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యం : సారథి

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడమే లక్ష్యమని మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ ముత్యాల పార్థసారథి పేర్కొ న్నారు. జన్మభూమి వార్డు సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నదని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించేందుకు ప్రతి ఒక్కరు క షి చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన మాజీ ఛైర్మన్ గురవయ్యానాయుడు, శాప్ మాజీ ఛైర్మన్ గురవయ్యానాయుడు, పార్టీ నాయకులు విజయ్‌కుమార్, పులి రామచంద్ర, నాగరాజు, ప్రసాద్‌నాయుడు, చక్రాల ఉషా పలువురు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం జన్మభూమి మా ఊరు

● ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

శాంతీపురం, జనవరి 03, మనం న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జన్మ భూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దండికుప్పం, కొలమడుగు, శివరామపురం పంచాయతీ కేంద్రాల్లో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉండడమే కాకుండా పరిసరాలను కూడా శుభ్రంగా పెట్టుకుంటే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఆర్థికంగా ఎదుగుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు వినిపించి, అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కొలమడుగు పంచాయతీ రామాపురంలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించారు అలాగే శివరామపురం పంచాయతీ వడ్డువంక తారురోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీఎంఎస్ చేర్మెన్ శ్యామరాజు, సీఎం పే మనోహర్, మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్, ఎంపిపి పుష్ప, జెడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపిపి ఉదయ్, మండల పార్టీ అధ్యక్షుడు విజయరామిరెడ్డి, రెస్కో డైరెక్టర్లు విశ్వ, జయరామిరెడ్డి, వెంకటేశు, ఏఎంసీ డైరెక్టర్లు నాగభూషణం, రామక్రిష్టప్ప, గోవిందరాజులు, బసవరాజు, స్థానిక సర్పంచులు బీరప్ప గౌడు, యశోదభాస్కర్, నాయకులు ఉయ్యాల జయరామిరెడ్డి, కేశవులు, శేఖర్, రామక్రిష్ణ, అభిరావమ్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూలే జయంతి వేడుకలు

శ్రీకాళహస్తి జనవరి3 మనం న్యూస్: సావిత్రి భాయ్ పూలే 187వ జయంతిని శ్రీకాళహస్తిలో పలువురు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ ముత్యాల పార్థసారధి ఆధ్వర్యంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సారధి మాట్లాడుతూ పూలే అందరికీ ఆదర్శప్రాయులన్నారు. పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆమె ఆశయ సాధనకు క షి చేయాలని పేర్కొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో :

పూలే జయంతిని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డివిజన్ కార్యదర్శి రెడ్డిపల్లి సురేష్ ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సురేష్ మాట్లాడుతూ స్త్రీలకు విద్యకోసం ఆనాడే పాఠశాలను ఏర్పాటు చేసి ధీరవనిత పూలే అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మెన్నత స్త్రీ పూలే అన్నారు. ఐద్వా నాయకురాలు కుప్పమ్మ మాట్లాడుతూ స్త్రీలకు సమాన హక్కులు కల్పించాలని, మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాటం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్, గురవయ్య, గంధం మణి, వెంకటేష్, శశికిరణ్ పలువురు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికే జన్మభూమి

● గాలి మురళీనాయుడు



తొట్టంబేడు, జనవరి3, మనం న్యూస్: ప్రజా సమస్యలు పరిష్కరించ డానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్న తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చోడవరం, గుండెలి గుంట, పెన్నలపాడు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు రేషన్‌కార్డులు, ఫించన్లు, పక్కాగ హాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభల్లో మురళీనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వాటి ఫలాలు పేద ప్రజలకు అందేలా కృషిచేయాల్సిన బాధ్యత అధికారులు, నాయకులపై ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం అన్నారు.

పార్టీల కతీతంగా ప్రజలు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటు న్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో తొట్టంబేడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామాంజులనాయుడు, భాస్కర్‌నాయుడు, చంద్రారెడ్డి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

చిత్తూరు

[illegible]

● [illegible] సాధ్యం

● [illegible] 19,(మనం న్యూస్): ఆరోగ్య పథకాల సద్వినియోగముతో, మాతశిశు మరణాల అదుపు సాధ్యమనిడాక్టర్ [illegible] సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండయ్య, ఆరోగ్య వైద్యాధికారి [illegible] పరీక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఈచర్ వాహనం

పలమనేరు జనవరి 3,(మనం న్యూస్): బంగారుపల్లి వద్దూరుకు చెందిన ధనరాజు(29)తన సొంత పని నిమిత్తం కొలమాసనపల్లి [illegible] ఆస్పత్రికి తీసుకొనివచ్చారు.అతని తలకు బలమైన గాయం అవ్వడంతో పలమనేరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి రుయాకు రెఫర్ చేశారు.పలమనేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరెమ్మ పార్థివదేహాన్ని సందర్శించిన ఆర్.వి.సుభాష్ చంద్ర బోస్

ఈనెల 21వ తేదీన వైయస్ఆర్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మభూమిలో ఉపాధ్యాయునికి సన్మానం

ఎమ్మెల్యే సునీల్ కుమార్

బంగారు[illegible] పూతలపట్టు



[illegible] వైసీపీ నాయకులు, కార్యకర్తల

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

జన్మభూమిలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండాలి

నందలూరు, జనవరి 3 (మనం న్యూస్): సంక్షేమ పథకాల మార్గదర్శిని 5వ విడత జన్మభూమి అని, సంక్షేమసంతృప్తి అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్ళడం నిజమని ఆర్‌డిఓ వీరబ్రహ్మం, ఎంపిపి మేడా పద్మజలు పేర్కొన్నారు. మండలంలోని ఆడపూరు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి అధ్యక్షతన 5వ విడత జన్మభూమిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ, ఎంపిపిలు మాట్లాడుతూ ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రీ మెట్రిక్ ఉపకార వేతనలు (5 నుండి 8వ తరగతి వరకు, 9 నుండి 10వ తరగతి వరకు), పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్, ఉన్నత లభ్యత పాఠశాలలురెసిడెన్షియల్ (బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌రెసిడెన్షియల్), ఉన్నత లభ్యత పాఠశాలలుడేస్కాలర్స్ (బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌డేస్కాలర్స్) విదేశీ విద్యాపథకం, మెట్రిక్ పూర్వ వసతి గృహాలు, కళాశాల వసతి గృహాలు, ఆంధ్రప్రదేశ్ సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలు5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత రెసిడెన్షియల్ విద్య, ఎన్‌టిఆర్ విద్యోన్నతి (సివిల్ పరీక్షలకు శిక్షణ), ఉచిత విద్యుత్'జగ్జీవన్‌జ్యోతి పథకం' షెడ్యూల్ కులముల కాంపోనెంట్, షెడ్యూల్ తెగల కాంపోనెంట్, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ, శాఖాపరమైన చట్టాలు అమలు, కులాంతర వివాహ ప్రోత్సాహక బహుమతి, అంబేద్కర్ స్మృతివనం, మైనార్టీ యువతుల కొరకు దుల్హన్ పథకం, గిరిపుత్రిక కళ్యాణ పథకం, సంక్షేమశాఖల కార్పొరేషన్‌లు (ఫెడరేషన్‌లలో అమలవుతున్న పథకాలు), బ్యాంక్ సంబంధిత పథకాలు, బ్యాంక్‌తో సంబంధంలేని పథకాలు ఎస్‌సి, బిసి, ఎస్‌టి కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ పవిత్ర జెరూసలేం యాత్ర, క్రైస్తవ శ్మశానవాటికకు ఆర్థిక సహాయం, చర్చిల నిర్మాణం, మరమ్మత్తులకు ఆర్థిక సహాయం, చర్చిల ఆధ్వర్యంలో నిర్వహించే క్రైస్తవ సంక్షేమ పథకాలకు ఆర్థిక సహాయం, పోటీ పరీక్షల కొరకు ఉచిత ఆర్థిక సహాయం లాంటి ఇంకెన్నో పథకాలను ఇప్పటికే చంద్రబాబునాయుడు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 2న ప్రారంభమైన జన్మభూమి 11వ తేదిన ముగిస్తుందని, ప్రతి జన్మభూమి కార్యక్రమంలో ఆటల పోటీలు, ఎగ్జిబిషన్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, సాంస్కృతిక కార్యక్రమాలు ఖచ్చితంగా ఉండాలని తెలియజేశారు. ప్రతి జన్మభూమి కార్యక్రమంలో సాయంత్రం 3 గంటలకు ముఖ్యమంత్రి సందేశం ఉంటుందని తెలిపారు. ఆరోజు జరిగిన జన్మభూమి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై సాయంత్రం 6 గంటలకు జరుగు వీడియోకాన్ఫరెన్స్‌కు ఆయా గ్రామ పంచాయతీ అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. జన్మభూమి ముగింపు రోజున ఆయా జన్మభూమిలో విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఆర్‌టిసి రీజనల్ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్, ఎంపిడిఓ మల్లీశ్వరి, ఇఓఆర్‌డి ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, రాజంపేట వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు తాటి సుబ్బరాయుడు, సీనియర్ టిడిపి నాయకులు జంగంశెట్టి సుబ్బయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాష, ఆడపూరు ఎంపిటిసి సౌజన్య, అధికారులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ: యుటిఎఫ్

నందలూరు, జనవరి 3 (మనం న్యూస్):2018 సంవత్సరం మార్చి నెలలో జరగబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ (విద్యాసామగ్రి)ని యుటిఎఫ్ నాయకులు విద్యార్థులకుపంపిణి చేశారు. నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, యుటిఎఫ్ నాయకులు రౌఫ్‌బాష, శివవరప్రసాద్, ప్రేమ్‌కుమార్, రమేష్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థుల కోసం మాదిరి ప్రశ్నాపత్రాలతో కూడిన ఆల్‌ఇన్ ఒన్ పుస్తకం తయారు చేసి విద్యార్థులకు అందజేస్తున్నామని అన్నారు.

ఇందులోని ప్రశ్నలు ప్రతి సంవత్సరం 70 శాతం దాకా వస్తున్నాయని ఆయన తెలిపారు. పుస్తకాలు కావాల్సిన వారు 9908884484 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకుడు రామిరెడ్డి, మారేళ్ళ శీను, పిచ్చయ్య, హరి, శ్యామ్యూల్, కృపానందం, విద్యార్థులు, ఇతరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

చిట్వేలి, జనవరి 3 (మనం న్యూస్) :సమస్యలను ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరించే లక్ష్యమే జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాధనాయుడు అన్నారు.

చిట్వేలి మండలం తిమ్మా యపాలెం, రాజుగుంట గ్రామాలలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన పేదల, బడుగు, బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించే అధికారి లేకపో యారనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం పార్టీ జన్మభూమి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరి అధికారులను ఒకే చోట పంచాయతీలో సమావేశ పరచి రైతులు కాని, సామాన్య ప్రజలు కాని వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు పోవడం సమస్యలకు తక్షణమే పరిష్కారం అందేందుకు వీలుగా ఉంటుందన్నే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రిచేపట్టడం జరిగింద న్నారు.

కాని కొంతమంది ప్రతిపక్ష నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని వాస్తవాలు అందరికీ తెలుసని ఆయన అన్నారు. అలాగే అక్కడికి వచ్చిన ఒక మహిళ ఇంటి స్థలం కాని, రేషన్ కార్డు కాని, పక్కా గృహం లేదని సమావేశం దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడే సంబందిత తహశీల్దార్, హౌసింగ్ ఎఇలు అర్హులైన ఆమెకు రేషన్ కార్డుకు సంబందించి పత్రాలను స్వీకరించడం జరిగింది.

జన్మభూమి కార్యక్రమానికి ప్రత్యేక స్పెషల్ అధికారిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ పరిశీలకుడు మరియు రాష్ట్ర మాంసం అభివృద్ధి ఛైర్మన్ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ ఏ జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు తక్కువగా వస్తాయో ఆ గ్రామంలో జ్మభూమి కార్యక్రమం జరగనట్టేనని ప్రతి ఒక అధికారి జన్మభూమి కార్యక్రమం పట్ల గ్రామాల్లో ముందుగా అవగా హన కల్పించి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు వచ్చి వారి సమస్యలను తెలియ పరచుకోవాల్సిందిగా వారికి వివరించాలని అధికారులను కోరారు. అప్పుడే జన్మభూమి కార్యక్రమానికి న్యాయం చేసిన వారవుతారని వారు ఈ సందర్భంగా అధికారులను కోరడం జరిగింది.

కార్యక్రమంలో మండల అధ్యక్షులు కెకె చౌదరి, కట్టా బాలాజీ, తహశీల్దార్ ప్రభాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు, కో ఆప్షన్ సభ్యులు గులాం బాష, తిమ్మాయపాలెం సర్పంచ్ వెంకటయ్య, మాజీ మండలాధ్యక్షుడు గుండయ్యనాయుడు, విద్యుత్ శాఖ అధికారి చలపతి, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పంపిణీ

రైల్వేకోడూరు, జనవరి 3 (మనం న్యూస్) :స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వ నా ధనాయుడు ఇద్దరు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి పంపి ణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలం గాదెలకు చెందిన పూలమనేని బుల్లయ్యకు రూ.2.40 లక్ష లు,కోడూరు మండలానికి చెందిన మద్దెన సుబ్బరామయ్యకు రూ.30 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైందని ఆయన తెలిపారు. ఆర్థిక స్తోమతలేని పేదలు వైద్య ఖర్చుల బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొంటే వారికి మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తిన గంగయ్య యాదవ్,సురేష్‌వర్మ,సర్పంచ్ రవికుమార్‌రాజు,మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు: ఆర్‌డిఓ వీరబ్రహ్మం

ఒంటిమిట్ట, జనవరి 3 (మనం న్యూస్):గ్రామాలలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్‌డిఓ వీరబ్రహ్మం అన్నారు.మండలంలో పెన్నపేరూరు,గొల్లపల్లె గ్రామాలలో సర్పంచ్‌లు నరసింహులు,స్వర్ణల అధ్యక్షతన జన్మభూ మిమా ఊరు కార్యక్రమంపై గ్రామ సభలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌డిఓ వీర బ్రహ్మం మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామ సభల ద్వారా పరిష్కరిం పబడతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూ మిమా ఊరు కార్యక్రమం ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.అనంతరం ఆయన అధికారులతో కలిసి చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు.అనంతరం ప్రజలు వివిధ సమస్యల పై గ్రామసభలో అధికారులకు అర్జీలు అందజేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య,ఎంపిడిఓ వెంకటప్రసాద్,తహశీల్దార్ శిరీష,ఎంపిటిసి సుభాన్,రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గడ్డం జనార్ధనరెడ్డి, టిడిపి నాయకులు గజ్జల శ్రీనివాసరెడ్డి, గజ్జల నరసింహారెడ్డి, గజ్జల వెంకటసుబ్బారెడ్డి,సుబ్బానాయుడు,అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సేవా భావంతోనే విద్యాభివృద్ధికి సాధ్యం

చిట్వేలి, జనవరి 3 (మనం న్యూస్) :చిట్వేలి వంటి మారుమూల ప్రాంతంలో సేవా భావంతో పాఠశాల స్థాపించడం అభినందనీయమ ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాంసం ఉత్పత్తుల అభివృద్ధి ఛైర్మన్ చంద్ర దండు ప్రకాష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన చిట్వేలిలోని శ్రీసాయి వికాష్ విద్యాసంస్థలను సందర్శించి తిరుమల విశ్వనాధం,విద్యా సంస్థల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య నాయుడులు ఆయనకు సన్మానం నిర్వహించారు.అలాగే విద్యాసంస్థలలోనే హాస్టల్ గదులను, భోజన శాలలను పరిశీలించడం జరిగింది. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించేలా సేవా భావంతో విద్యా సంస్థలను విస్తరించాలని ప్రకాష్‌నాయుడు సూచించారు.

అనంతరం కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు సమ్మెట వీరాంజనరాజు, జన్మభూమి కమిటీ సభ్యులు గూడూరు నాగరాజు, ఆయనను సత్కరించడం జరిగింది. అలాగే బాలురెడ్డయ్య నాయుడులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న కమిషనర్ రమణారెడ్డి

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ పలు అభివృద్ధి సంక్షేమ పథాకలను ప్రవేశపెట్టారన్నారు. వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రమణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, మాజీ కౌన్సిలర్ మల్లెల సుబ్బరాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సంజీవరావులు అన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ పాఠశాలలో జన్మభూమిమా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నూతన రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు, మహిళలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో పిపి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ సానే శేఖర్, వడ్డెర కె.వి.రమణ, డిఇ శ్రీనివాసులు, ఎఇ మోహన్, వివిధ శాఖల అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

రైల్వేకోడూరులో జన్మభూమి మాఊరు

రైల్వేకోడూరు, జనవరి 3 (మనం న్యూస్) :రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా సాధించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని ఎపిఎండిసి వైస్ ఛైర్మన్, ఎండి, జన్మభూమిమా ఊరు నోడల్ అధికారి సిహెచ్ వెంకయ్యచౌదరి అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లె గ్రామంలో ఎంపిడిఓ ఎవి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జన్మభూమిమా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నోడల్ అధికారి వెంకయ్యచౌదరి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని వాటిపై సరైన అవగాహన లేకపోవడం వలన సద్వినియోగం చేసుకోవడంలో ప్రజలు వెనుకబడి ఉన్నారని ఈ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొనేందుకు ముందుండాలని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ఈ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఆరోగ్యంపై ఖర్చు చేస్తుందని అన్నారు.

విద్యా, వైద్యం, రైతు సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ఈ జన్మభూమి వేదికలో వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని వారి సమస్యలను అధికారులకు తెలియజేసేందుకు ఇది ఒక మంచి వేదికని అన్నారు. ఈ 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం, 4వ విడత జన్మభూమి కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన సమస్యలను ఎంతవరకు పరిష్కారమయ్యాయో కూడా తెలియజేయడం జరుగుతుందన్నారు. అనంతరం జన్మభూమి నియోజకవర్గ పరిశీలకులు ప్రకాష్‌నాయుడు, సర్పంచ్ కస్తూరి చంద్రశేఖర్‌నాయుడు, పారిశ్రామికవేత్త విశ్వేశ్వరనాయుడు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడులు మాట్లాడారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా విద్యాభివృద్ధి కోసం సావిత్రి బాయి సేవలు కొనియాడదగినవి

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్) :మహిళల విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయ్ పూలే చేసిన సేవలు కొనియాడదగినవని రీజెన్సీ నలంద విద్యా సంస్థల సిఎఒ ఎస్.ప్రవీన్‌కుమార్ అన్నారు. బుధవారం రీజెన్సీ నలంద విద్యా సంస్థల్లో పూలే జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ సుదీర్‌బాబులు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారంటే అది సావిత్రిబాయ్ చలువేనన్నారు. ఆనాడు మహిళలు కేవలం వంటింటికే పరిమితమయ్యేవారని అలాంటి వారికి విద్య నేర్పించేందుకు ముందుకు వచ్చి వారికి ఉచితంగా విద్య నేర్పించిందన్నారు. అందుకే ఈనాడు మహిళలు విద్య, రాజకీయ,క్రీడా,వ్యాపార రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు.అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్) :మహిళ ఉపాధ్యాయులకు స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయ్ పూలే అని రాష్ట్ర కళా నిలయం అధ్యక్షుల, ఉపాధ్యాయుడు అబ్బిగారి రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సరస్వతిపురం ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయ్ పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బయటకు రాలేని పరిస్థితుల్లో సావిత్రిబాయ్ పూలే, స్త్రీ విద్య, సమాజ సేవ కోసం ఆమె విశేషంగా కృషి చేసిందన్నారు. దర్మశాస్త్రాలను పాటించకుండ స్త్రీలకు, అంటరాని వారికి విద్య నేర్పుతున్నందుకు ఆమెను సమాజంలో నుండి వెలివేయాలని మన ధర్మవాదులు పట్టుబట్టిన ఆమె ధైర్యంగా ముందుకు వెళ్లి మహిళలకు విద్యను నేర్పించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిలర్ పిల్లి రామకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయ్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు, లయన్ షేక్ అబ్దుల్లా, పాఠశాల ఉపాధ్యాయులు రామలక్ష్మమ్మ, సుబ్రమణ్యంరెడ్డి, రాంమోహన్‌లు పాల్గొన్నారు.

ఓబనపల్లెలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం

రైల్వేకోడూరు, జనవరి 3 (మనం న్యూస్): మండలంలోని ఓబనపల్లె గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని ఎపిఎండిసి ఎండి, జన్మభూమి నోడల్ అధికారి సిహెచ్ వెంకయ్యచౌదరి అన్నారు. బుధవారం ఓబనపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి చంద్రశేఖర్‌నాయుడు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు గ్రామాల్లో కొన్ని సమస్యలను ఎండి దృష్టికి తీసుకొచ్చారు. రైతులకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్, ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఎండిని కోరగా ఆయన స్పందిస్తూ ఈ గ్రామాన్ని దత్తత తీసుకొనేందుకు తాము సిద్ధమని, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం ట్రాన్స్‌కో, జన్‌కో సిఎండికు సిఫార్సు లేఖను పంపుతామని అన్నారు. అలాగే ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం సమస్య కాదని దానిని నిర్వహించడమే సమస్య అవుతుందని అని ఎపిఎండిసి సంస్థ మంగంపేటలో జిల్లాలోని అత్యాధునిక పరికరాలతో కూడిన ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, దాదాపు కోటి రూపాయలతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి 50 లక్షల రూపాయల విలువ చేసిన అత్యాధునిక పరికరాలు అందులో ఏర్పాటు చేశామని అన్నారు. క్యాన్సర్‌ను ముందే కనుగొనే పరికరాన్ని కూడా ఈ కేంద్రంలో ఏర్పాటు చేశామని, మంగంపేటకు వెళ్ళేందుకు ప్రతి నెలకు రెండు సార్లు ఎపిఎండిసి బస్సును కూడా ఈ గ్రామానికి పంపేందు కు సిద్ధమని అంతే కాకుండ సంస్థలో ఎమర్జన్సీ అంబులెన్స్ వాహనాలు కూడా ఉన్నాయని వాటిని కూడా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. కార్యక్ర మంలో జన్మభూమి పరిశీలకులు ప్రకాష్ నాయుడు, ఎంపిడిఒ శ్రీనివాసులు, మాజీ ఎంపిపి కనుపర్తి ఈశ్వరయ్య, రామచంద్రనాయుడు, కస్తూరి ఓబయ్యనా యుడులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ చంద్రశేఖర్‌నాయుడు, గడికోట సుబ్బ రాయుడు, కస్తూరి రామచంద్రనాయుడు ఎండి వెంకయ్య చౌదరిని ఘనంగా సన్మానించారు.

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు న్యాయమైన కోర్కెలు తీర్చాలి

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్):విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది ఇందుకు నిరసనగా బుధవారం డిఇ కార్యాలయ ఆవరణలో కార్మికులు ఉరితాడు తగిలించుకొని చావులే శరణ్యమంటూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రవికుమార్, యుఇఇయు డివిజన్ కార్యదర్శి ఈరి శ్రీహరి, యుఇసిడబ్ల్యుయు డివిజన్ అధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శి బాలకృష్ణలు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి నేరుగా జీతాలు ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మీటర్ రీడర్లు, బిల్ కలెక్టర్‌లకు పీసు రేట్ రద్దు చేసి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ.10 లక్షలు బీమా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు తీర్చడంలో మొండివైఖరి అవలంభించడం దారుణమన్నారు. ఇలాగే కొనసాగితే కార్మికులందరూ ఏకమై పోరాటాలకు సిద్ధం అవుతామన్నారు. కార్యక్రమంలో జి.చంద్రారెడ్డి, కె.అమర్‌నాథ్, జగదీశ్వరరెడ్డి, శివ, ఎం.రాజా, మల్లికార్జునరెడ్డి, కుమారస్వామి, రామచంద్ర, మధు, లక్ష్మీరెడ్డి, శివారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

మన్నూరులో చంద్రన్న కానుకలు పంపిణీ

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్):పట్టణ పరిధిలోని మన్నూరు 19వ వార్డులో చంద్రన్న సంక్రాంతి కానుకలను టిడిపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఇడిమడకల కుమార్, మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకులు కటారు సుబ్బరామిరెడ్డి చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి సిఎం సంక్షేమ కార్యక్రమాలను ఆపకుండ నిర్విఘ్నంగా చేస్తున్నారన్నారు. ప్రజలు చంద్రబాబు చేస్తున్న సేవలను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లయన్ షేక్ అబ్దుల్లా, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహమ్మద్ ఇషాక్, ఖాజామొహిద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కడప

ఆటలతో ఆనందం

నందలూరు, జనవరి 3,మనం న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో రాణించినప్పుడే వారిలో ఆనందం కలుగుతుందని మండల వైసిపి అధ్యక్షులు సిద్దవరం గోపిరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని అరవపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో స్వర్ణాంధ్ర మదర్‌ల్యాండ్ విక్టరీ స్కాట్ గ్రూప్ ఆధ్వర్యంలో సంస్థ అ. ధ్యక్షులు వేపగుంట సామ్రాజ్ నిర్వహించిన వాలీబాల్ పోటీలను బాలుర రాజంపేట పార్లమెంట్ స్థాయి ఉన్నత పాఠశాలల వాలీబాల్ పోటీలను గోపిరెడ్డి ప్రారంభించారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా గ్రీష్మంత్‌రెడ్డి,అభిషేక్,వంశీ,సౌందర్యరాజన్,ఎన్ఎస్అమర,కార్తీక్,హర్షవర్థన్,పెంచలయ్య,మహమ్మద్,మున్నాలువ్యవహరించారు.వాలీబాల్ పోటీలలో నందలూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధమ,మంటపం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ విజేతలుగా నిలిచారని సామ్రాజ్ తెలిపారు.కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు అరిగెల దినేష్,గీతాల నరసింహారెడ్డి,గొబ్బిళ్ళ త్రినాధ్,పనతల గంగయ్య,మాబాషా,పుత్తా శంకర్,విశ్రాంతలోకోపైలేట్ భాస్కరయ్యలు పాల్గొన్నారు. నేడు రాజంపేట పార్టిమెంట్ స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కబాడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని విద్యార్థినికి తీవ్రగాయాలు



తీవ్రంగా గాయపడిన మాధవి

రాజంపేట క్రైమ్, జనవరి 3 (మనం న్యూస్):పట్టణపరిదిలోని మన్నూరు,మునక్కాయలపల్లి క్రాస్‌వద్ద బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడందో దొమ్మిరాజు మాధవీ అనే విద్యార్థినీ తీవ్ర గాయాలపాలైంది. పెద్దకారంపల్లి మిట్టపల్లికి చెందిన మాధవి రాజంపేటలో ఓ ప్రైవేటు డిగ్రీకళాశాలలో డిగ్రీ చదువుతోంది.బుధవారం ఎపి04డిఎన్ 9717 అనే నెంబరుగల ద్విచక్రవాహ నంలో వెళ్తుండగా రాజంపేట నుండి బోయనపల్లికి వెళ్తున్న ఎపి04ఎజి 7740 అనే నెంబరుగల వాహనం ఢీ కొనడంతో విద్యార్థినీ తీవ్రగా యాలపాలయ్యాయి. తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరు పతికి రెపర్ చేసి మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

గంగపేరూరులో జన్మభూమిమాఊరు విజయవంతం

ఒంటిమిట్ట, జనవరి 3 (మనం న్యూస్):ఒంటిమిట్ట మండలం 5 విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం సర్పంచ్ కట్టా నారాయణ అధ్యక్షతన బుధవారం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటప్రసాద్,స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య,తహశీల్దార్ శిరీ షాలు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు.ప్రజలు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. సర్పంచ్ కట్టానారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో లోటుబడ్జెట్‌లో ఉన్నా రైతు రుణమాఫీ, పించన్లు, డ్వాక్రా రుణాలు, చంద్రన్న కానుకలు,బిసి,ఎస్సీ,ఎస్టీ కాపురుణాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందని, బహిరంగ మలవిసర్జనవల్ల వ్యాదులు వచ్చి రోగాలబారిన పడకుండా చూడాలని కోరారు. ఈ కార్య క్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల నుండి జనసేనను బలోపేతం చేద్దాం

సుండుపల్లె,జనవరి3,మనం న్యూస్:గ్రామాల నుండి జనసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ తెలిపారు.బుధవారం రాష్ట్ర నాయకులను కలిసిన సుండుపల్లె జనసేన నాయకుడు శ్రీనివాసులును కోరారు.ప్రతి గ్రామం నుండి పార్టీని బలోపేతం చేసి రాబోవు ఎన్నికలలోపు మరింత బలోపేతమయ్యేలా చూడాలన్నారు.ప్రజల సమస్యలపైన కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటూ సమస్యలు ప్రబుత్వానికి తెలిపేలా చూడాలన్నారు.త్వరలోనే మండలాల వారీగా జనసేన పార్టీ కార్యకర్తలను నాయకులను మండల అధ్యక్షులను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.అలాగే త్వరలోనే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ కడప జిల్లాలో పది రోజుల పాటు బస చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జన సేన సేవాదళ్ సమన్వయ కార్యకర్త రంజిత్‌కుమార్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చింతపండు చారే విద్యార్థులకు భోజనం

- ప్రభుత్వ పాఠశాలల్లో దారితప్పుతున్న మధ్యాహ్న భోజనం
-పర్యవేక్షణలో అధికారుల లోపం





నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 03:ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే చిన్నారులకు మధ్యాహ్న భోజనంలో చింతపండు చారే దిక్కయింది. పౌష్టికాహారంతో విద్యార్థులకు భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం దారి తప్పుతోంది. పిల్లల భోజనంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాల్సిన అధికారుల లోపంతో విద్యార్థులకు అందించే భోజనం పౌష్టికాహార లోపంతో అందుతున్నది. నాయుడుపేట మండలం కాపులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కాపులూరు పరిసర ప్రాంతాలైన చినమత్తూరు, వాసుదేవపురం గిరిజన కాలనీ, కాపులూరు కండ్రిగ, కాపులూరు గిరిజన కాలనీ, కూచివాడ, కల్లిపేడు గంగమ్మకట్ట తదితర ప్రాంతాల నుంచి విద్యార్థినీవిద్యార్థులు కాపులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. అయితే ఆ విద్యార్థులకు చదువుతోపాటు ఆ పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాల్సివుంది. మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం బుధవారం పప్పు, ఆకు కూర, గుడ్డు అందించాల్సి వుంది. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన నిర్వాహకులతో కుమ్మక్కై పాఠశాలలో చదివి విద్యార్థినీ విద్యార్థులకు చింతపండు చారుతో మధ్యాహ్న భోజనం వడ్డించారు. 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆ అన్నం తినలేక ఇబ్బంది పడ్డారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదవే విద్యార్థులకు ఖచ్చితంగా అందించాలని ప్రభుత్వం పదే పదే చెబుతున్నప్పటికీ ప్రభుత్వ మాటలను పక్కనబెట్టి క్షేత్రస్థాయిలో చదువుకునే విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదు. ఓ వైపు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నది. దీని ద్వారా పేద పిల్లలు వీధిన పడుతున్నారని కొందరు ధర్నాలు చేపడుతున్నారు. ప్రభుత్వం అందించిన మెనూతో కూడిన భోజనం విద్యార్థులకు నిర్వాహకులు సక్రమంగా పెట్టడం లేదు. ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అనేకమంది ప్రైవేటు పాఠశాలలకు మొగ్గుచూపుతున్నారు. ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చి చదువుకునేలా ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. పరిస్థితి ఇలా వుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించకుండా విద్యార్థులు రోగాలబారిన పడే విధంగా చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకుల తీరు విస్మయంగా వుంది. వారు వారి సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారే తప్ప పిల్లల ఆరోగ్యాన్ని గాలికొదిలేస్తున్నారు.

ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు:

- నిర్వాహకురాలు కోటమ్మ

మధ్యాహ్న భోజన పథకానికి 5 నెలల నుంచి నిధులు మంజూరు చేయలేదని నిర్వాహకురాలు కోటమ్మ తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులకు చింతపండు చారుతో అన్నం పెట్టడంపై ఆమెను ప్రశ్నించగా, ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని, పిల్లలకు భోజనం ఎలా పెట్టాలని ఆమె ప్రశ్నించింది. ప్రభుత్వం నిధులు సకాలంలో ఇస్తే విద్యార్థులకు మంచి భోజనం అందిస్తామని ఆమె తెలిపింది.

పరిశీలిస్తాం.. చర్యలు తీసుకుంటాం:

- ప్రధానోపాధ్యాయులు ఆదెయ్య

కాపులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చింతపండు చారుతో వడ్డించడంపై ప్రధానోపాధ్యాయులు ఆదెయ్య పరిశీలిస్తాం.. చర్యలు తీసుకుంటాం..అని అన్నారు. మెనూ ప్రకారం ఎందుకు వడ్డించలేదో విచారిస్తానని ఆయన తెలిపారు.

జన్మభూమి కమిటీ సభ్యులకోరకే 'జన్మభూమి- మావూరు'

-ప్రభుత్వం ప్రకటించింది ఒకటి..ఆచరిస్తున్నది మరొకటి
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 03:రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న జన్మభూమి- మావూరు కార్యక్రమం గ్రామ స్థాయిలో వుండేజన్మభూమి కమిటీ సభ్యులకేనని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక సుదుద్దేశ్యంతో జన్మభూమి- మావూరు నిర్వహి స్తుంటే, క్షేత్రస్థాయిలో టీడీపీ నాయకులు దురుద్దేశ్యంతో చూస్తున్నారని అన్నారు. పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న జన్మభూమి- మావూరు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్‌లను ఇబ్బందులకు గురిచేస్తూ నిర్వహించడం అవసరమా.. అని ఆయన ప్రశ్నించారు. మండల స్థాయి అధికారులు ఈ పది రోజులు వారి వారి పనులు మానుకుని ప్రజా సమస్యలను పక్కనబెట్టి జన్మభూమి- మావూరు కార్యక్రమంలో కాలయాపన చేయడం సరైనా పద్ధతా.. అని ఆయన ప్రశ్నించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న జన్మభూమి- మావూరు కార్యక్రమంలో ప్రజలు లేక వెలవెలబోతున్నాయని ఆయన అన్నారు. అధికారులు, నాయకులు ఒకరి ముఖాలు ఒకరు చూసుకునేందుకు తప్ప ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యారని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు కొత్తరేషన్ కార్డులు, పెన్షన్‌లు, పక్కా గృహాలు, రాయితీ రుణాలు అందిస్తున్నాం అని ఆర్భాటాలు చేసిందే తప్ప ఆచరణలో విఫలమైందని తెలిపారు. కాకి లెక్కలతో లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు జన్మభూమి- మావూరు కార్యక్రమానికి ప్రకటించినట్లు చెబుతున్నదని, కాని గ్రామ స్థాయిలో అవి అమలు కావడం లేదని అన్నారు. ప్రతిపక్షపార్టీకి చెందిన నేతలు ఎవరైనా ప్రజా సమస్యలపై మాట్లాడితే వారిని ఉద్దేశ్యపూర్వకంగా పక్కన పెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. జన్మభూమి- మావూ రు కార్యక్రమంలో నిర్వహిస్తున్న గ్రామ సభలలో పట్టుమని పది మంది లేకుండానే నిర్వహిస్తున్నారని, ఇది ఎవరి స్వలాభం కోసం నిర్వహిస్తున్నారో ప్రభుత్వ పెద్దలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకునే అవసరం వుందని ఆయన అన్నారు. టీడీపీ ప్రభుత్వ పెద్దలు ఉపయోగం లేని కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, త్వరలోనే ప్రజలు వారికి బుద్ధి చెబుతారన్నారు. జన్మభూమి- మావూరు కార్యక్రమంలో పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల్లో అనేక తప్పులు వున్నాయని, ఆ తప్పులతోనే వినియోగదారులకు రేషన్ కార్డులు పంపి ణీ చేస్తున్నారన్నారు. దీని ద్వారా వినియోగదారులు ఆ తప్పొప్పులను సరిది ద్దుకునేందుకు కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరగాలని, ఇదీ టీడీపీ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న వరమని ఎద్దేవా చేశారు. ఎంతో విలువైన అధికారుల సమ యం దీని ద్వారా వృధా అవుతున్నదని, ప్రజల సమస్యలను గాలిలో పెడుతు న్నారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక వారు నిరాశతో వెళ్తు న్నారని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో నిర్వహించే జన్మభూమి- మావూరు కార్యక్రమానికి గ్రామం సర్పంచ్‌లతో పంచా యతీ నిధులను ఖర్చు చేయిం చి గ్రామాల అభివృద్ధిని టీడీపీ ప్రభుత్వమే అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఉపయోగం లేని నీరు-చెట్టు, నీరు-ప్రగతి కార్య క్రమాలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించి జన్మభూమి కమిటీ సభ్యుల పేరుతో వాటిని దుర్వియోగం చేసిందని ఆయన తెలిపారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రభుత్వ పెద్దలు ప్రజా ధనా న్ని కాపాడి, ప్రజలకు సుపరిపాలన అందించాల్సింది పోయి ప్రజా ధనంను దుర్వినియోగం చేసి అభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. సుపరి పాలన అందించాలంటే వైఎస్ ఆర్‌సిపి అధికారంలోకి రావాల్సిందేనని, ప్రజలు అందుకు సంసిద్ధంగా వుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు క ట్టా సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మ ణ్యం రెడ్డి, ఆ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులో జన్మభూమి

సి.ఎం. పర్యటన దృశ్యాలు













1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
   1) వావిలాల గోపాలకృష్ణయ్య
   2) తెన్నేటి విశ్వనాథం
   3) అయ్యదేవర కాళేశ్వరరావు
   4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
   1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
   2) గైడ్ టు జాగ్రఫీ
   3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
   1) 1784 2) 1786
   3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
   1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
   3) మీర్ మహబూబ్ అలీఖాన్
   4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
   1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
   2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
   3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
   4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
   1) దేశీయకొండ పట్టణం
   2) వాలికొండాపురం
   3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
   1) కేథరిన్ 2) మేరీ
   3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
   1) 1509 2) 1510
   3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
   1) లార్డ్ హెన్నీ హార్డింజ్
   2) చార్లెస్ మెట్‌కాఫ్
   3) లార్డ్ విలియం బెంటింక్
   4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1914 2) 1916
    3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
    1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
    3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
    1) 1806 2) 1816
    3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
    1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    2) మాగంటి అన్నపూర్ణమ్మ
    3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
    4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
    1) తాండ్ర పాపారాయుడు
    2) విజయరామరాజు
    3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
    1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    2) ఎ.సి.మజుందార్
    3) మోతీలాల్ నెహ్రూ
    4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
    3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
    1) 1950 ఏప్రిల్ 18
    2) 1951 మే 16
    3) 1950 మే 16
    4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
    1) వారణాసి 2) పూణె
    3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
    3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
    1) మెహదీ నవాజ్‌జంగ్
    2) వినాయకరావు కొరాట్కర్
    3) దిగంబరరావు బిందూ
    4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
    1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
    3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
    1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
    3) ఇండియన్ బ్యాంక్
    4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
    1) ఆదోని 2) ముండ్లపాడు
    3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
    1) 1906 2) 1908
    3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
    1) 1824 2) 1826
    3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
    1) మోతీలాల్ నెహ్రూ
    2) బులుసు సాంబమూర్తి
    3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
    1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
    3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
    1) 1813 చార్టర్ చట్టం
    2) 1833 చార్టర్ చట్టం
    3) 1781 జుడికేచర్ చట్టం
    4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
    1) ఒడిశా 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
    1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
    3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
    1) దండి 2) చంపారన్
    3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
    1) అంత:పుర విషయాలు
    2) విద్యా విషయాలు
    3) ఓడరేవు విషయాలు
    4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
    1) 1954 2) 1959
    3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
    1) కలకత్తా 2) మద్రాస్
    3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
    1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
    3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
    1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
    2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
    3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
    4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
    1) యానాం - ఫ్రెంచ్
    2) గోవా - పోర్చుగీసు
    3) పులికాట్ - డచ్చి
    4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
    1) సి.రాజగోపాలాచారి
    2) లార్డ్ మౌంట్‌బాటన్
    3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
    1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
    3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
    1) ది లండన్ ఇండియన్ సొసైటీ
    2) ఇండియన్ అసోసియేషన్
    3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
    4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
    1) 1905 2) 1907
    3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
    1) ఎండ్లూరి సుధాకర్
    2) కత్తి పద్మారావు
    3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
    1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
    3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ప్రఫుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
    2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
    3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
    4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
    1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
    3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
    1) కన్నడం 2) బెంగాలీ
    3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
    1) మొదటి షా ఆలం
    2) బహదూర్‌షా జాఫర్
    3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
    1) మైకేల్ మదుసూదన్ దత్
    2) ముల్కరాజ్ ఆనంద్
    3) దీనబంధు మిత్ర
    4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
    1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
    3) దాదాబాయ్ నౌరోజీ
    4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
    1) పాట్నా 2) అలహాబాద్
    3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
    1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
    3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
    2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
    3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
    4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
    1) 1764 అక్టోబర్ 22
    2) 1791 నవంబర్ 16
    3) 1757 ఆగస్టు 12
    4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
    1) రామ్సే మెక్‌డోనాల్డ్
    2) లాయిడ్ జార్జి
    3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
    1) లాంగల్ 2) ది సోషలిస్ట్
    3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 1;
5) 4; 6) 2; 7) 1; 8) 2;
9) 1; 10) 2; 11) 3; 12) 3;
14) 4; 15) 4; 16) 2; 17) 4;
18) 4; 19) 4; 20) 3; 21) 2;
22) 3; 23)4; 24) 1; 25) 1;
26) 2; 27) 4; 28) 3; 29) 2;
30) 2; 31) 4; 32) 3; 33) 1;
34) 1; 35) 4; 36) 3; 37) 4;
38) 2; 39) 3; 40) 1; 41) 2;
42) 4; 43) 1; 44) 4; 45) 4;
46) 2; 47) 3; 48) 4; 49) 4;
50) 2; 51) 4; 52) 4; 53) 1;
54) 2; 55) 2.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
   1) గ్రసని 2) వాయునాళం
   3) పక్కటెముకలు 4) విభాజక పటలం
2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
   1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
   3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు
3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
   1) నోరు 2) ఆహార వాహిక
   3) జీర్ణాశయం 4) చిన్న పేగు
4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
   1) కేంద్రక పూర్వజీవులు
   2) పక్వ ఆర్‌బీసీలు
   3) నిజకేంద్రక జీవులు 4) 1, 2
5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
   1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
   2) వెన్నుపాము
   3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం
6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
   1) శైవలాలు 2) బ్యాక్టీరియా
   3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు
7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
   1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
   4) ఎండిన విప్పారని పూమొగ్గలు
8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏది?
   1) నత్తలు 2) తేనెటీగలు
   3) పాములు 4) మౌత్‌లు
9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
   1) విభాజక పటలం
   2) గుండెలో నాలుగు గదులు
   3) రెక్కలు 4) మెదడు
10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
    1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
    3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు
11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
    1) గాల్జీ సంక్లిష్టాలు
    2) మైటోకాండ్రియా
    3) ప్లాస్టిడ్లు 4) ప్లాస్మిడ్లు
12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
    1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
    3) క్రొమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు
13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
    1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
    3) శోషణం 4) అనువంశికం
14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
    1) అడినిన్ 2) గ్వానైన్
    3) థైమిన్ 4) సైటోసీన్
15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
    1) ప్రతికృతి 2) అనునాదం
    3) టాన్స్‌లొకేషన్ 4) అనులేఖనం
16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
    1) 128 2) 127
    3) 64 4) 32
17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
    1) G-1 దశ 2) S-దశ
    3) G-2 దశ 4) మధ్యస్థ దశ
18. క్షయకరణ విభజనలో పారాగతి జరిగే దశ?
    1) డిప్లోటీన్ 2) జైగోటీన్
    3) పాకిటీన్ 4) డయాకైనసిన్
19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
    1) హప్‌మిస్టర్ 2) హాబర్‌లాంట్
    3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్
20. కణజాల వర్ధనంలో అర్థఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
    1) అగార్-అగార్ 2) జిగురు
    3) రెసిన్ 4) పిండి పదార్థం
21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
    1) దారునాళం
    2) చాలనీ నాళ మూలకాలు
    3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ
22. జతపరచండి
    కణజాలం
    i) స్థూలకోణ కణజాలం
    ii) దృఢ కణజాలం
    iii) దారువు
    iv) పోషక కణజాలం
    విధులు
    a) నిర్జీవ యాంత్రిక కణజాలం
    b) సజీవ యాంత్రిక కణజాలం
    c) నీటి రవాణా
    d) ఆహార పదార్థాల రవాణా
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-b, ii-a, iii-c, iv-d
    3) i-d, ii-c, iii-b, iv-a
    4) i-c, ii-d, iii-b, iv-a
23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
    1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
    3) పరిచక్రం 4) దవ్వ
24. కాస్సేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
    1) పరిచక్రం 2) బాహ్యచర్మం
    3) అంతశ్చర్మం 4) దవ్వ
25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
    1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
    3) రావి 4) వెదురు
26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
    1) సెల్యులోజ్ 2) ఖైటిన్
    3) సుబరిన్ 4) క్యూటిన్
27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
    1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
    3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం
28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
    1) బీజ కవచం 2) పుష్పాసనం
    3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం
29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
    ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
    బి) హెస్పరీడియం - నిమ్మ - అంతరఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
    సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
    డి) లోమేంటం - చింత - పూర్తి పటం
    1) ఎ, డి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
    1) స్ట్రైగా 2) రఫ్లీషియా
    3) ఒరబాంకి 4) సాంటాలమ్
31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
    1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
    2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
    3) పాక్షిక వేరు పరాన్న జీవి
    4) పాక్షిక కాండ పరాన్న జీవి



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
    1) మొక్కజొన్న 2) ఈనోథీరా
    3) డ్రాసోఫిలా 4) బార్లీ
33. జతపరచండి
    ఫైటో హార్మోన్లు
    i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
    iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
    ప్రభావం
    a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
    b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
    c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
    d) అగ్రాధిక్యత
    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-b, ii-d, iii-c, iv-a
    3) i-c, ii-b, iii-d, iv-a
    4) i-c, ii-d, iii-b, iv-a
34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
    ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
    సి) జన్యు వాహనం
    1) ఎ, బి, సి 2) ఎ
    3) బి, సి 4) ఎ, సి
35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
    కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
    1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
    2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
    3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
    4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.
36. జతపరచండి.
    వైరస్ రకం
    i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
    iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
    దాడి చేసే అతిథేయి
    a) శిలీంధ్రాలు
    b) సయనో బ్యాక్టీరియాలు
    c) బ్యాక్టీరియాలు d) జంతువులు
    e) ఈస్ట్
    1) i-b, ii-e, iii-a, iv-d
    2) i-b, ii-c, iii-d, iv-a
    3) i-c, ii-b, iii-d, iv-a
    4) i-c, ii-a, iii-c, iv-b
37. **నిశ్చితం (A):** వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
    కారణం (R): ఇవి ప్రోటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
    1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
    2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
    3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
    4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.
38. జతపరచండి.
    జాబితా-1
    i) హైడ్రోఫోనిక్స్
    ii) బాష్పోత్సేక నిరోధం
    iii) స్కోటో ఎక్టివ్
    iv) గర్డలింగ్ ప్రయోగం
    జాబితా-2
    a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
    b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
    c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
    d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
    e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-d, ii-b, iii-a, iv-c
    3) i-c, ii-d, iii-b, iv-a
    4) i-c, ii-a, iii-b, iv-d
39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
    1) యాక్సిక్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
    2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
    3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
    4) పైవన్నీ
40. జతపర్చండి
    పరాన్న జీవులు
    i) ఎంటమీబా హిస్టోలెటికా
    ii) ట్రిపనోమా గాంచియన్సీ
    iii) ప్లాస్మోడియం వైవాక్స్
    iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
    వ్యాధులు
    a) అతి నిద్ర
    b) అమీబిక్ డిసెంట్రీ
    c) మలేరియా
    d) ఆంత్రాక్స్
    e) బోదకాలు
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-b, ii-a, iii-d, iv-e
    3) i-b, ii-a, iii-c, iv-e
    4) i-c, ii-b, iii-d, iv-e
41. జతపరచండి
    జాబితా-1
    i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
    iii) ఫ్రినాలజీ iv) ఇథాలజీ
    జాబితా-2
    a) మెదడు అధ్యయనం
    b) చేపల అధ్యయనం
    c) సరీసృపాల అధ్యయనం
    d) ఆవరణ శాస్త్రం
    e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-c, ii-b, iii-a, iv-e
    3) i-c, ii-b, iii-a, iv-d
    4) i-c, ii-a, iii-b, iv-e
42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
    1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
    3) జలగ 4) పైలా
43. కిందివాటిలో సరికాని జత ఏది?
    ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
    బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
    సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
    1) ఎ, బి, సి 2) బి
    3) ఎ, సి 4) ఎ, బి
44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
    1) ప్లాస్మోడియా మలేరియే
    2) ప్లా-పాల్సీపెరం
    3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్
45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
    1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
    2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
    3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
    4) 1, 2
46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
    1) ప్రోటోజువా పరాన్నజీవి
    2) బ్యాక్టీరియా 3) వైరస్
    4) హెల్మింథిస్ పరాన్నజీవి
47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
    ఎ) హన్‌సన్స్ డిసీజ్
    బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
    డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
    ఎఫ్) ఫ్లూ
    1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
    3) ఎ, డి, ఎఫ్
    4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్
48. జతపరచండి.
    ఆల్కలాయిడ్స్ మొక్కలు
    i) ఎల్ఎస్‌డి a) ఎరిత్రోక్సైలాన్
    ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
    iii) కొకైన్ c) కెన్నాబిస్
    iv) హసిస్ d) ఎర్గాట్
    e) కమెల్లియా సయనెన్సిస్
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-d, ii-b, iii-a, iv-c
    3) i-d, ii-a, iii-b, iv-c
    4) i-b, ii-c, iii-d, iv-c
49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
    1) డోపమైన్ 2) అడ్రినలిన్
    3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

కడప

మాదిగలు పోరాటం చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదు

రాజంపేట, జనవరి 3 (మనం న్యూస్):మాదిగలకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి నేడు గద్దెనెక్కిన తర్వాత అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఆది నుండి మోసం చేస్తున్నాయని ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకుడు వెలగచెర్ల శివయ్యమాదిగ అన్నారు. బుధవారం పాత బస్టాండు కూడలిలో ఉపవాస దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్‌లో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉపవాస దీక్షలు చేపట్టారన్నారు. ఇప్పటికే ఎస్‌సిలో ఉన్న 59 కులాల ప్రయోజనాలకు సంబందించి విద్యా, ఉద్యో, రాజకీయాలలో 15 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చారని, 24 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ మాదిగ జాతి కోసం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకొన్న పాపాన పోలేదన్నారు. శాంతియుతంగా వర్గీకరణ బిల్లు కోసం పోరాడుతున్న మందకృష్ణమాదిగను అక్రమంగా నిర్భందించడం దారుణమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేమూరి వెంకటేష్ మాదిగ, బి.సుబ్బయ్య, చేమూరి మురళీ, టి.రామకృష్ణయ్య, కత్తి కొండయ్య, జడా మధు, రాజేష్, హరి, పుల్లయ్య, రాజా, జయరామయ్య, వంశీలు దీక్షలో ప్గొన్నారు.

సమస్యలు పరిష్కరించనపుడు జన్మభూమి ఎందుకు ?

ప్రభుత్వ కార్యక్రమమా లేక ప్రచార ఆర్భాటమా

బద్వేలు ,జనవరి03 (మనం న్యూస్): ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూ నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం కేవలం పార్టీ ప్రచారానికే తప్ప ప్రజాసమస్యల పరిష్కారానికి కాదని సీపీఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని రాదాక్రిష్ణ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సీపీఐ నాయకులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహించినప్పటికీ ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. ఇప్పటివరకు జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో ప్రజలనుంచి సుమారు 10వేలకు పైగా దరఖాస్తులు చేసుకున్నప్పటికీ వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. అలాగే అన్నిశాఖల అధికారుతో నిర్వహించాల్సిన జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు లేకుండా నిర్వహించడం దారుణమని,ఇది ప్రభుత్వ కార్యక్రమమా లేక , ప్రచార ఆర్భాటమా అని ప్రశ్నించారు. అలాగే మున్సిపాలిటీలో తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి రూ.5వేలకు బ్రహ్మంసాగర్ కుళాయి కనెక్షన్ డిపాజిట్‌గా నిర్ణయించి మున్సిపాలిటీ గుర్తించిన 48 స్లమ్ ఏరియాలలో ఉచితంగా నీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. 15వ వార్డులోని సుజలస్రవంతి పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే నిబంధనలు పాటించని ప్రైవేటు వాటర్‌ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పార్థసారథి మాట్లాడుతూ రూ.200 లోపు ఇంటి బాడుగగ ఉన్నవారికి రూ.5వేలకే కుళాయి కనెక్షన్ డిపాజిట్‌గా నిర్ణయించామన్నారు. ప్రైవేటు వాటర్‌ప్లాంట్ల చర్యలకు నోటీసులు పంపిణీచేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, నాయకులు అనిల్, ప్రభాకర్, పెంచలయ్య, సుబ్బారెడ్డి, రంతుల్లాఖాన్, శ్రీను, సుబ్బరాయుడు, సుబ్బయ్య, విజయమ్మ, అమ్ములు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు

సుండుపల్లె, డిసెంబర్ 3, మనం న్యూస్:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చదువుల తల్లి, స్త్రీజాతి విముక్తి ప్రదాత సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలను ప్రజాసంఘాలు మరియు పార్టీ నాయకులు వీరభద్ర డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నవయసులోనే బాల్య వివాహాలు చేసుకొని విద్యార్థినుల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని, అలాకాకుండా ప్రతి ఒక విద్యార్థిని చదివి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం దేశంలో ప్రతి ఒక్క స్త్రీ చదువుకొని ఆత్మగౌరవాన్ని నింపిన మెన్నత వ్యక్తి సావిత్రిబాయి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పల్లం నాగేంద్ర, రమణయ్య, వీరనాగయ్య, బీసీ నాయకులు రమేష్ ఆచారి, యల్లయ్య, ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రసాభాసగా సాగిన జన్మభూమి కార్యక్రమం





బ్రహ్మంగారిమఠం,జనవరి03 (మనం న్యూస్):మండలంలోని తోట్లపల్లె గ్రామంలో బుధవారం జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో ప్రజాసమస్యలను ఉద్దేశించి సర్పంచ్ భర్త రమణారెడ్డి మాట్లాడుతూ తోట్లపల్లె గ్రామంలో సర్పంచ్ వాణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఈ పంచాయతీలోని పలు సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి ప్రతి పని చేపడుతున్నామని , ప్రజా సమస్యలపైనే అధికారులతో సమావేశమై వారి సమస్యలను తీర్చేవిధంగా చేస్తున్నామని బోరింగులురిపేరు,విద్యుత్ మోటార్ల రిపేరు చేయించడం జరిగిందని, అలాగే తోట్లపల్లె పంచాయతీలో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాకుండా మా సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పంచాయతీలోని చాలాపనులు పెండింగ్‌లో ఉన్నాయని మెయిన్‌రోడ్డునుంచి నర్సిరెడ్డిపల్లె, తోట్లపల్లె పాతూరు, కొత్తపల్లె, పాపిరెడ్డిపల్లె బీసీ కాలనీలకుఅలాగే పాపిరెడ్డిపల్లెఎస్సీకాలనీకి సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని అలాగే తోట్లపల్లె ఎస్సీ కాలనీకి 16కేవి క్రింద రెండు మోటార్లు ఆడుతున్నాయని కావున వీటిని రెండు భాగాలుగా విడగొట్టాలని అలాగే వ్యవసాయశాఖాధికారులు రైతుల పక్షాన నిలబడాలని పంచాయతీలోని రైతు సమస్యలపై అధికారులు స్పందించి సమస్యలను తీర్చేవిధంగా చూడాలని తోట్లపల్లె చెరువుకు నిధులు కేటాయించి, మరమ్మతులు చేయాలని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు దీనిపై స్పందించాలన్నారు. అలాగే తెలుగుగంగ అధికారులు ప్రస్తుతం నీళ్ళ వస్తున్నాయని కానీ అవి యదావిధిగా మార్చి, ఏప్రిల్ వరకు తోట్లపల్లె గ్రామానికి నీటి సరఫరా అందించేలా చూడాలని అధికారులను కోరారు. ఎంపీపీదేవర్ల చక్రవర్తి మాట్లాడుతూ తోట్లపల్లె గ్రామంలో ప్రజలు సమస్యలు అదికంగా ఉన్నాయని అంగన్‌వాడీ సెంటర్లలో నాసిరకం కోడిగుడ్లను పిల్లలకు అందిస్తున్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులు మండలంలోని ప్రజలు ఫిర్యాలు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, పిల్లలకు పాలు , గ్రుడ్లు, ప్రభుత్వం ఇచ్చే వస్తువులను సక్రమంగా అందించాలన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అధికారులు ప్రజలకు తెలియజేసేవిధంగా చూడాలని ఆయన సమావేశంలో తెలిపారు. ఎంపీటీసీ బాలయ్య మాట్లాడుతూ తోట్లపల్లె గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇప్పటికే సర్పంచ్ భర్త రమణారెడ్డి ప్రతిరోజూ గ్రామసమస్యలపై చర్చించుకుంటామని తోట్లపల్లె పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఇద్దరం కలిసికట్టుగా పనిచేస్తున్నామని ప్రతిరోజూ సమస్యలపైనే మాట్లాడుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని ముఖ్యంగా తోట్లపల్లె గ్రామంలో అంగన్‌వాడీ భవనం ఏర్పాటుకు పంచాయతీ నిధులతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం చేపడతామని చెరువు పనులకు కూడా అధికారులతో సమావేశమై త్వరలో పనులు చేపట్టేందుకు కృషిచేస్తామన్నారు. అలాగే వీఆర్‌ఓ సంస్థ ద్వారా నిరుపేదలకు బాత్రూంలు కట్టిస్తామని , వీఆర్వో సంస్థవారుఈ సమావేశంలో తెలిపారని కావున గ్రామస్థులందరూ కలిసికట్టుగా రావాలని, గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు గ్రామస్థుల సహాయ సహకారాలు కావాలన్నారు. తోట్లపల్లె గ్రామంలోని రైతులు తమకు ఉన్నటువంటి పట్టాభూములు,డీ కేటీ భూములను వీఆర్వోనిర్లక్ష్యంతో ఆన్‌లైన్ కాకపోవడంతో గ్రామస్థులు అధికారులను నిలదీశారు. తక్షణమే తహశీల్దారు స్పందించి సమావేశంలో రైతులనుద్దేశించి మాట్లాడుతూ మీ సమస్యలను వీఆర్వో నా దృష్టికి తీసుకురాలేదని మీ రికార్డులను నా దృష్టికి తీసుకువస్తే వెంటనే ఆన్‌లైన్ చేస్తామని సమావేశంలో తెలిపారు. కావున సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే గ్రామస్థులు వీఆర్వోను తోడుకుని నా వద్దకు రావాలన్నారు. ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఆయాపంచాయతీలకు చెందిన అధికారులకు పనులను వేగవంతంగా చేసే దిశలో చూస్తామన్నారు. త్వరలో గ్రామాలలో ఎల్‌ఈడి బల్బులతో వీదిదీపాలు వెలిగిస్తామన్నారు.

స్త్రీ విద్యను ప్రోత్సహించిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయిపూలే

బద్వేలు,జనవరి03 (మనం న్యూస్):విద్యతోనే కుటుంబం, దేశం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ స్త్రీ విద్యను ప్రోత్సహించిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని మొల్ల సాహితీపీఠం అధ్యక్షులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. బుధవారం సిద్దవటం రోడ్డులోని సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద 186 జయంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ గురుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయుని, ఆమె స్త్రీ విద్యకొరకు ఎనలేని కృషిచేశారన్నారు. సావిత్రిబాయి పూలే తన భర్త వద్ద విద్యనభ్యసించి1848లో తన భర్త మహాత్మజ్యోతిరావు పూలే స్థాపించిన పాఠశాలలో బాలికల పాఠశాలలో ఉపాధ్యాయునిగా మరియు 1851లో అస్పృశ్య బాలికల కోసం వారు స్థాపించిన పాఠశాలలో పనిచేశారన్నారు. భర్త మరణాంతరం ఆయన ఉద్యమాలను అత్యంత ధైర్యసాహసాలతో కొనసాగించాలన్నారు. అణగారిన అస్పృశ్య స్త్రీల అభ్యున్నతి కోసం విశేషంగా కృషిచేయడమే కాక ప్రజల జీవితాలలో మార్పుకోసం ఆ జీవితానతరం కృషిచేసిన మహనీయురాలన్నారు. ప్రభుత్వం సావిత్రి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా, ఆమె జీవిత చరిత్రను ప్రాథమిక పాఠశాలలో పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షులు సుబ్బాచారి, వైఎస్సార్ సీపీ బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోపాల స్వామియాదవ్, యంబీసీ రాష్ట్ర కన్వీ నర్ బిసి.రమణ, మహిళా అధ్యక్షురాలు నాగభూ షణమ్మ, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, బద్దెన కళాపీఠం కార్యదర్శి సాంబ శివారెడ్డి, బలిజసంఘం నియో జకవర్గ అధ్యక్షులు దరి మిశెట్టి వెంకట సుబ్బయ్య, దళితనాయ కులు ప్రకాశం, దళిత రచయిత వర్మ,బీసీ సంఘం నాయకులు నాగేంద్ర, రాజగోపాల్, సగర సంఘం నాయకలు శ్రీరాములు, సిద్దు, రామక్రిష్ణ, వెంకటర మణ, బాలనరసింహులు పాల్గొన్నారు.

కేలండర్ విడుదల చేసిన అగ్రికల్చర్ అధికారి



బ్రహ్మంగారిమఠం,జనవరి03 (మనం న్యూస్): రైతు కార్మిక సంఘం2018 కేలండర్‌ను బుధవారం వ్యవసాయ శాఖ ఏవో మల్లికార్జునరెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు పంట సాగుచేసుకునేపుడు ఏయేసీజన్‌లో ఏయే పంటలు వేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనేఅంశాలపై వ్యవసాయశాఖాధికారులను సంప్రదించాలన్నారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకోసం సబ్సిడి రూపంలో ఎరువులు, మందులు ప్రభుత్వం అందిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల నాగిరెడ్డి, దస్తగిరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరును

అందరూ సద్వినియోగం చేసుకోవాలి

నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 03: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి కోరారు. బుధవారం నాయుడుపేట మండలం కూసివాడ, భీమవరం పంచాయతీలలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదల అభ్యున్నతి కొరకు జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతిఒక్కరికీ జన్మభూమి-మావూరు కార్యక్రమంలో రేషన్ కార్డులు అందిస్తారని తెలిపారు. వృద్ధాప్య, వితంతువుల కొరకు, పెన్షన్‌లు రానివారు కూడా జన్మభూమి-మావూరు కార్యక్రమంలో నమోదు చేసుకుని పెన్షన్లు పొందాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల వద్దకు అధికారులు వచ్చే విధంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రజా సంక్షేమం కొరకు ప్రారంభించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జన్మభూమి- మావూరు కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని టీడీపీ వారే కాకుండా, ఇది అందరి కార్యక్రమం అని తెలుసుకుని 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రజలు వారి వారి సమస్యలను ఈ జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మైత్రేయ, ఎంపీడీఓ శివయ్య, డ్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఐసిడిఎస్ సిడిపిఓ ప్రమీలా రాణి, వ్యవసాయ శాఖాధికారిణి కవిత, విద్యాశాఖాధికారి శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ భవాని, గృహ నిర్మాణశాఖ ఎఇ రమణయ్య, జడ్పీటీసీ పేరంశెట్టి రాంప్రసాద్,వైద్య సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీ ఏసుదాసు, డాక్టర్ చెన్నకేశవులు, అధికారులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



-చైర్‌పర్సన్ మైలారి శోభారాణి

నాయుడుపేట, మనం న్యూస్, జనవరి 03: ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట నగర పంచా యతీ చైర్‌పర్సన్ మైలారి శోభారాణి కోరారు. బుధవారం పట్టణంలోని రాజగోపాలపు రం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జన్మ భూమి- మావూరు కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ పేదల అభ్యున్నతి కొరకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. పట్టణంలో రేషన్ కార్డులు లేనివారు, పెన్షన్లు రానివారు దరఖాస్తు చేసుకుని సత్వరమే పొందాలని ఆమె కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జన్మభూమి-మావూరు కార్యక్రమం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, ఉమామ హేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఖాసిం, నాయకులు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరులో పాల్గొన్న వాకాటి, పరసా





సూళ్లూరుపేట టౌన్, మనం న్యూస్, జనవరి 03: సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డుల్లో బుధవారం ఛైర్‌పర్సన్ నూలేటి విజయ లక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఈ జన్మభూమి- మావూరులో పాల్గొని రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహనిర్మాణాల కొరకు అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ముగ్గురు గర్భవతులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం శ్రీమంతం జరిపారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం ఇన్‌ఛార్జ్ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జన్మభూమి-మావూరు కార్యక్రమం 2వ తేదీ నుండి ప్రారంభించామన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన వాగ్దానాలను అన్నింటినీ అమలుపరుస్తామని అన్నారు. ఇందులోభాగంగా వితంతు పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణాలను అందజేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ఏ వర్గమైనా, ఏ పార్టీ అయినా, అర్హులైన అందరికీ పథకాలను అందిస్తామని తెలిపారు. సొంత స్థలం వుంటే మూడున్నర లక్షలతో ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. మన్నారు పోలూరు, ఇలుపూరు గ్రామాల్లో టెండర్లను పిలిచి 3 ప్లస్ 3 అపార్ట్‌మెంట్లు పేదలు నివసించేందుకు అనుకూలంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. చంద్రన్న బీమా అర్హులైన అందరికీ వర్తిస్తుందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో సబ్సిడీల కింద రైతులకు 200 ట్రాక్టర్లు ఇచ్చామన్నారు. ఫ్లెమింగోఫెస్టివల్‌కు రూ.3 కోట్ల నిధులు తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, చెంగాళమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పరసారత్నం, నెలవల సుబ్రహ్మణ్యం, హర్షవర్ధన్ రెడ్డి, ఎఎంసి ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆర్‌డిఓ సేనానాయక్, సిఐ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లంపాడులో జన్మభూమి-మావూరు





దొరవారిసత్రం, మనం న్యూస్, జనవరి 03: మండలంలోని తల్లంపాడు గ్రామంలో బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. మొదట ప్రజలు రాకపోవడంతో ఖాళీ కుర్చీలు కనిపించాయి. మధ్యాహ్నం 12 గంటలకు రేషన్ కార్డులు, పింఛన్లు కొరకు ప్రజలు వచ్చి డిప్యూటీ తహసిల్దార్ వసంతమ్మకు అర్జీలు ఇచ్చారు. పల్లంపాడు, లింగంపాడు గ్రామాల్లో చాలామందికి రేషన్ కార్డులు, పింఛన్లు లేవని అధికారులను చుట్టుముట్టారు. దీంతో అర్జీలు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్ శోభారాణి, ఎంపీటీసీ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు

జన్మభూమి-మావూరు విజయవంతం చేయాలి



నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 03: నాయుడుపేట మండలం కాపులూరు గ్రామంలో గురువారం జరుగనున్న జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జన్మభూమి కమిటీ చైర్మన్ అప్పాడి సుబ్బరాయులు కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకై జన్మభూమి-మావూరు 5వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రజలు వారి వారి సమస్యలపై అర్జీల రూపంలో అధికారులకు తెలియజేస్తే, వారు సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్‌లు ఇస్తారని తెలిపారు. గురువారం జరుగనున్న జన్మభూమి- మావూరు కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ



నాయుడుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 03: మండలంలోని భీమవరం గ్రామంలో బుధవారం జరిగిన 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మైత్రేయ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కొరకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో విద్యార్థులకు పలు రకాల పోటీ లు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు తహసిల్దార్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిప్పల అల్లయ్య, ఉపాధ్యాయులు రవి పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

కలువాయి, మనం న్యూస్, జనవరి 03: కలువాయి మండలం కేంద్రం బివిఎన్ఆర్ జడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయినుల మహిళా దినోత్సవం సందర్భంగా సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.జనార్దనరెడ్డి మాట్లాడుతూ ఈ రోజు ఆధునిక భారత దేశ చరిత్రలో ధృవతార ప్రతిభావంతులు సావిత్రిభాయి పూలే అని అన్నారు. ఆమె తొలి ఆదర్శ ఉపాధ్యాయిని అని అన్నారు. సమాజంలో దురాచారాలైన బాల్య వివాహాలను నివారించేందుకు ఆమె పోరాటం చేశారన్నారు. 1840 మహారాష్ట్రంలోని పూనేలో మొట్టమొదట బాలికల పాఠశాలను తొమ్మిది మంది బాలికలతో ప్రారంభించారు. ఆమె కృషికి 1851 నవంబర్ 16న విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారన్నారు. సావిత్రిభాయి పూలే 1831 జనవరి 03వ తేదీన జన్మించారని తెలిపారు. ఇందులో భాగంగా 2017 డిసెంబర్ 28, 29, 30 తేదీలలో జరిగిన గ్రిగ్స్ పోటీలలో 100 మీటర్ల విన్నర్స్, కబడ్డీ విన్నర్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. పిఇటి మాస్టరు మణయ్య మాట్లాడుతూ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమి - మాఊరు

కలువాయి, మనం న్యూస్, జనవరి 03: మండలంలోని నూకనపల్లి, తెలుగురాయపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి -మావూరు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధిత అధికారులు అందరూ పాల్గొన్నారు. పెన్షన్లు, రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేసుకున్న వారి జాబితాలను చదివి వినిపించారు. నూకనపల్లి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్నవారి జాబితాను తెలిపారు.

నెల్లూరు

జన్మభూమి-మావూరు

- **చెర్లోయడవల్లి, రాములకొల్లు, కనుపూరు పల్లి గ్రామాల్లో**

ఆత్మకూరు,మనం న్యూస్, జనవరి 03ః మండలంలోని చెర్లోయడవల్లి, రాములకొల్లు, కనుపూరు పల్లి గ్రామాల్లో బుధవారం ఎంఆర్ఓ, ఎంపీడీఓ, డిటి ఆధ్వర్యంలో జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. చెర్లోయడవల్లిలో సర్పంచ్ అధ్యక్షతన ఎంఆర్ఓ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాన్ని చదివి వినిపించారు. అనంతరం ప్రజల నుండి పెన్షన్లు, రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలకు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ఓజిలిలో జన్మభూమి-మావూరు విజయవంతం

ఓజిలి, మనం న్యూస్, జనవరి 03ః ఓజిలి మండలంలో 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. సగుటూరు, బట్ల కనుపూరు కర్రబల్లవోలు గ్రామాల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ జన్మభూమి-మావూరు కార్యక్రమంలో తహసిల్దార్ సత్యవతి, ఎండిఓ పివి.నారాయణ, ఇఓ అండ్ పిఆర్డి బాలాజీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. కర్రబల్లవోలులో తహసిల్దార్ సత్యవతి, బట్లకనుపూరులో ఎండిఓ పివి.నారాయణ, సగుటూరులో ఇవోపిఆర్డి బాలాజీలు ఆధ్వర్యంలో ఈ జన్మభూమిని విజయవంతంగా నిర్వహించారు.

తిరుపతిలో బౌద్ధ మహాసమ్మేళనం

తిరుపతి కల్చరల్, జనవరి 03, మనం న్యూస్ః పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలోని రామానాయుడు కల్యాణ మండపంలో 8వ బౌద్ధ మహా సమ్మేళనం ఫిబ్రవరి 9,10,11వ తేదీలలో జరుగుతుందని తిరుపతి ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దగ్గుపాటి శ్రీహరిరావు తెలియచేశారు. బుధవారం ఉదయం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటువంటి మహా సమ్మేళనాలు ఆంధ్రప్రదేశ్‌లో ఏడు జరిగాయి. ఇది ఎనిమిదవ మహాసభ. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థను డాక్టర్ అంబేద్కర్ 1955వ సంవత్సరంలో స్థాపించారు. బౌద్ధమతం సర్వమానవ సమానత్వాన్ని బోధిస్తుంది. బుద్ధం శరణం గచ్చామి, ధర్మం శరణం గచ్చామి, సంఘం శరణం గచ్చామి, అహింసో పరమ ధర్మః అన్న సూత్రాలను బౌద్ధమతం ప్రచారం చేస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా బౌద్ధమతం చాలా ప్రజాదరణ పొందుతున్నది. అనేక మంది రోజురోజుకి ఈ మతంలో చేరుతున్నారు. ఇందులో బౌద్ధ భిక్షువులు, సమత సైనిక దళ సభ్యులు పాల్గొని ఉపన్యాసాలు ఇస్తారు. సుమారు 2వేల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ప్రాచీన భారతీయ వారసత్వ సాంస్కృతిక ఉత్సవాలను గురించి ప్రజలకు బోధిస్తారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక సంఘ నాయకులు కె. భాస్కర్‌రావు, డి. రామాంజనేయులు, ఎస్. మునిరత్నం, ధర్మారావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికార్యక్రమంలో పశువైద్యశిబిరం

రామకుప్పం, జనవరి3, మనంన్యూస్ ః రామకుప్పం మండలం బందార్లపల్లి గ్రామపంచాయితీ నందు బుదవారం జరిగిన జన్మభూమి కార్య క్రమం లొ పశువైద్య శాఖ ద్యారా ఈశిబిరాన్ని నిర్యహించారు ఈశిబిరాన్ని ఉదయం 8 గంటలకు కుప్పం స్పెషల్ జె.డి.లక్ష్మి నాయక్ ఎ.డి రవికుమార్.ప్రారంబించారు,అనంతరం రామకుప్పం,కొంగనపల్లి పశువైద్యశాల డాక్టర్లు వినొద్ కుమార్,చరిత,పశువులకు టికాలు, 100పశువులకు పిడుదలు ఈగల మందులు పిఛికారు చేశారు, తరువాత, 40 దూడలకు నత్తల మందులు త్రాగించి ఆవులకు చూడు నిర్దారణ పరిక్శలు చేశారు .ఈకార్యక్రమం లొ సిబ్బంది యల్.యస్.ఒ, రఘుపతి .వి.ఎ,నందిని.గొపాలమిత్రులుధాముసుందరం,రైతులుపాల్గొన్నారు.

ఘనంగా పోలీసుల అవగాహన సదస్సు

తిరుపతి కల్చరల్, జనవరి 03, మనం న్యూస్ః స్థానిక రేణిగుంట రోడ్డులోని ఆటోనగర్‌లో బుధవారం ఉదయం 'ప్రజల్లో భద్రతపై పోలీసు అధికారులతో అవగాహన సదస్సు' జరిగింది. ఈ కార్యక్రమానికి అలిపిరి సిఐ బి.వి. శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్‌లోని ప్రతి వర్క్ షాపులో వివిధ సిసి కెమెరాలు అమర్చుకోవాలి. రాత్రుల పూట లైట్లు వేసియుంచాలి.

ఆబాకలో జన్మభూమి-మావూరు

సూళ్లూరుపేట రూరల్, మనం న్యూస్, జనవరి 03ః సూళ్లూరుపేట మండల పరిధిలోని ఆబాక, కెసిఎన్ గుంట, కడపత్ర, మంగా నెల్లూరు గ్రామాలలో బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఆబాకలో ఎంపీడీఓ శివ ప్రసాద్ అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అర్హులందరూ అర్జీలు ఇవ్వాలని, రేషన్ కార్డులు, మరుగుదొడ్లు, పెన్షన్లు, వితంతు పెన్షన్లు కోసం అర్జీలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆబాక సర్పంచ్ కరిముల్లా, నవీన్‌కుమార్, ఎంఆర్‌పి మునిరాజా, వైద్య, ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.





మంగా నెల్లూరులో జన్మభూమి-మావూరులో

మంగానెల్లూరులో సూపరింటెండెంట్ వినీల్ కుమార్ అధ్యక్షతన బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చంద్రన్న బీమా, చంద్రన్న కానుక తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శంకరయ్య, వైద్య, ఆరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూరులో జన్మభూమి-మావూరు

ఆత్మకూరు,మనం న్యూస్, జనవరి 03ః ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 12,13,18 వార్డులలో బుధవారం జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 12, 13 వార్డులలో ఉదయం జరగగా, 18వ వార్డులో మధ్యాహ్నం 2 గంటలకు జరిగింది. జన్మభూమి-మావూరు కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు విచ్చేశారు. 12, 13 వార్డులు అరుంధతీవాడలో, 18వ వార్డు హైస్కూల్‌లో నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు మాట్లాడు తూ ఆత్మకూరు మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడిన దరిమిళా అభివృద్ధిలో ఇప్పుడిప్పుడే కొత్త రూపు రేఖలు తీర్చిదిద్దుకుంటున్నదని, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని, రేషన్ కార్డులు, హౌసింగ్ ఫర్ ఆల్, ఆధార్‌కార్డులు, రేషన్ కార్డులు తదితరాలు అర్జీలు ఇచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా అభివృద్ధిని ఆగనీయడంలేదని, ప్రతి వార్డులో సిమెంటు రోడ్లను పూర్తిగా వేసేందునకు ప్రయత్నిస్తున్నామని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే భేదం లేకుండా ప్రజలందరికీ అందుబాటులో వుంటూ అందరి సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలందరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయల నిధులు తెప్పిస్తున్నారని అన్నారు. ఇంటి పన్నులను అందరూ తప్పక చెల్లించాలని, ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 12,13,18 వార్డుల కౌన్సిలర్లు, వార్డుల ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం లేని 'జన్మభూమి-మావూరు'

పెళ్లకూరు, మనం న్యూస్, జనవరి 03ః పెళ్లకూరు మండలం పెన్నే పల్లి గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ప్రజలకంటే అధికారులే అధికంగా కనిపించారు. దీనికి ప్రధాన కారణం వైఎస్ఆర్‌సిపి జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని బహిష్కరించింది. అదియును గాక ప్రజల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమం పట్ల నిరాసక్తత కనిపించింది.

తహసిల్దార్ నాగరాజ్యలక్ష్మి అధ్యక్ష తన జరిగిన ఈకార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలు, వాటి పరిష్కారాలు గురించి అవగాహన కలిగించారు. మండలంలోని కానూరు రాజుపాళెం గ్రామంలో జరిగిన జన్మభూమి- మావూరు సభకు ఎంపీడీఓ ఎసి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సభలో కానూరు రాజు పాళెం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాల్సిన ఆవశ్యకతను, పాఠశాల లో వున్న బోధన, బోధనేతర వనరులను గురించి చేసిన ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.



కోటితీర్థం, ఏటూరు, పాతపాడు గ్రామాల్లో జన్మభూమి-మావూరు

చేజర్ల, మనం న్యూస్, జనవరి 03ః చేజర్ల రూరల్ మండలం కోటితీర్థం గ్రామంలో బుధవారం ఎంపీడీఓ, ఆధ్వర్యంలో జన్మ భూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాణిక్యం మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన పెన్షన్లు, రేషన్ కార్డులు,ఇళ్ల స్థలాలకు అర్జీలు ఇవ్వాలని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మాణం, ఇళ్లు నిర్మాణం, ఉపాధిహామీ పనులు తదితర పథకాలన్నీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ, ఎన్ఆర్‌ఇజిఎస్ ఎపిఓ, వెలుగు ఎపిఎం, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు. ఏటూరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంఆర్ఓ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన ఏ విషయమైనా 10(1) అడంగలు వుండి పాస్‌బుక్‌లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఆధార్, రేషన్ కార్డులలో తప్పులుంటే వెంటనే మీసేవ ద్వారా పరిష్కరించు కోవాలని కోరారు. రెవెన్యూ శాఖలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో వుంటూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శేఖర్‌రెడ్డి, గ్రామస్తుల, విఆర్ఓ, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. అలాగే పాతపాడులో డిటి రామకృష్ణ ఆధ్వర్యంల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా

ఖ్యాతి గడించిన సావిత్రిభాయి పూలే

కడప రూరల్, జనవరి 3 మనం న్యూస్ : భారతదేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలిగా ఖ్యాతి గడించిన మొన్నత మహిళ సావిత్రిభాయి పూలే అని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగమూర్తి అన్నారు. భారతీయ తొలి ఉపాధ్యాయిని క్రాంతిజ్యోతి సావిత్రిభాయి పూలే జయంతిని బీసీ సంక్షేమం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం బీసీ సంక్షేమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా అధ్యక్షురాలు వల్లూరు నారాయణమ్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అధ్యక్షుడు లింగమూర్తి మాట్లాడుతూ దళిత పీడిత ప్రజలకు విద్య నేర్పి దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా ఆమె ఖ్యాతి గడించారన్నారు. 1831 జనవరి 3న జన్మించి జ్యోతి రావుపూలే సహధర్మచారినిగా అణగారిన ప్రజల జీవనోద్ధరణకు పాటుపడిన ఆణిముత్యం సావిత్రి భాయి పూలే అన్నారు. విద్యార్థులకు వసతి గృహాలు, పేదల పట్ల కరుణతో పాటు ప్లేగువ్యాధితో బాధపడే వారికి చికిత్సనందించారని చివరకు ఆమె కూడా ప్లేగు వ్యాధికి గురై 1897 మార్చి 10న అమరులయ్యారన్నారు. ఆమె చూపిన బాటలోనే పేద దళిత బడుగు వర్గాల ప్రజలందరు పయనించడమే కాకుండా ఆమెకు ఘన నివాళి అర్పించాలన్నారు. మహిళా ఉపాధ్యక్షురాలు జయశ్రీ, ధనలక్ష్మీ, గోవిందునాగరాజు, బాపనపల్లె శివయ్య, శ్రీనివాసులు, జిల్లా ఆర్గనైజింగ్‌కార్యదర్శి వెంకటరమణ, బీసీనాయకులు పురుషోత్తమ రాజు పాల్గొన్నారు.





సావిత్రి బాయి పూలే అందరికీ ఆదర్శం

కడప భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా సావిత్రి బాయి పూలే అందరికీ ఆదర్శప్రాయులని బ్లడ్2లివ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పట్టుపోగుల పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రాష్ట్రీయ సేవా సమితి మానసిక వికలాంగుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని డీబీయంకే సంస్థ జిల్లా అధ్యక్షులు నిత్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయురాల్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కన్నారు. అందరూ చదవాలని, అందరూ సమానంగా బ్రతకాలని, అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. 19వ శతాబ్దంలో ఆమె సాగించిన పోరాటం ముందు కులం, వర్గం, లింగ వివక్ష వంటి శక్తులన్నీ తలవంచాయన్నారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ విస్సురాయల్ చేతుల మీదుగా పవన్ కుమార్ మహిళా ఉపాధ్యాయురాల్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతి, సాయి, సురేంద్ర, రాస్ టీచర్లు లలిత, పద్మావతి, చంద్రకళ, వరలక్ష్మీ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుక పేదలకు వరం తిరుమల హాస్పిటల్స్ ఏఓ తేజ

కడప సిటీ, జనవరి 3 మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగ సందర్భంగా తెల్లరేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక ఇవ్వడం వరంలాంటిదని తిరుమల హాస్పిటల్స్ పరిపాలన అధికారి మంచాల మారుతీ తేజ అన్నారు. బుధవారం రవీంద్రనగర్‌లోని 97వ నంబర్ చౌకదుకాణంలో డీలర్ పి.పెంచలనరసింహులు ఆధ్వర్యంలో తెల్లరేషన్ కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతీ సంవత్సరం రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు



చంద్రన్న రంజాన్ తోఫా, క్రైస్తవులకు చంద్రన్న క్రిస్మస్ కానుక అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పండుగకు కావల్సిన పామాయి ల్, గోధుమపిండి, చక్కర, బెల్లం, నెయ్యి తదితరాలు పంపిణీ చేయడం అభినందనీయమ న్నారు. రాష్ట్రంలోని అన్ని మతాల వారు సుఖసంతోషాలతో ఆయా పండుగలను జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు అభిమతమన్నారు. ఉన్నవారితో పాటు పేదలు కూడా సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకునేందుకు చంద్రన్న సంక్రాంతి కానుక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలుగు ప్రజలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.పెంచలమ్మ, కె.కెజియా రాణి, యం.జ్యోతి, దేవి, పి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల గణాంకాల సేకరణ



సుండుపల్లె, డిసెంబర్ 3, మనం న్యూస్: విద్యార్థుల గణాంకాలను ఎంకెఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు సేకరించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి తెలిపారు. ఐదో విడత జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సుండుపల్లె గ్రామ పంచాయతీలోని దిగువగుండ్లావాండ్లపల్లెలో విద్య ప్రొఫైల్ సంబంధించి ప్రతి ఇంటికీ వెళ్లి విద్యార్థుల సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. ఎంత మంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారో తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి గణాంకాలను సేకరించడంతో పాటు విద్యా వ్యాప్తికి సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కల్పించామన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ పీవో సాలేహా,వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున, మండల కో ఆర్డినేటర్ రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ చూపాలి

కడప సిటీ, జనవరి 3 మనం న్యూస్ : సమాజ పురోగతిలో పత్రికలు, టీవీ చానెళ్ల కృషి ఎనలేనిదని ప్రభుత్వ సంక్షేమ పథకా లు ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు ప్రభుత్వానికి తెలి యజేయడంలో జర్నలిస్టులు చేస్తున్న కృషి గొప్పదని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు.

బుధవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి సూర్యనారాయణ పలు జర్నలిస్టు సమస్యల కు సంబంధించి వినతిపత్రాలు అందించా రు. జర్నలిస్టులకు ప్రకటించినంతగా సంక్షే మపథకాలు అమలు కావడం లేదన్నారు. కొత్త జీవో పేరుతో కాలయాపన జరుగు తోందన్నారు. 201819కి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుకు కనీస విద్యార్హత నిబంధనసడలించాలన్నా రు. ఎలక్ట్రానిక్ మీడియాను వర్కింగ్ జర్న లిస్టుల చట్టంలోకి తీసుకురావాలన్నారు. ట్రిబుల్ బెడ్‌రూమ్‌ల గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నారు.

చిన్న దినపత్రికలు,వార, పక్ష, మాసపత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలన్నారు. జర్నలిస్టులపై దాడులు నిలువరించేలా దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వృత్తిభద్రత విధి నిర్వహణలో బద్రత కల్పించాలన్నారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో జర్నలిజం కోర్సులు ప్రవేశపెట్టాలని సీఎంకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

ఉక్కు ఉద్యమాన్ని అణచివేస్తున్న చంద్రబాబు

కడప రూరల్, జనవరి 3 మనం న్యూస్ : జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీకి ఏప్రిల్ 6 నాటికి శంకుస్థాపన చేయకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన మూల్యం చెల్లించకతప్పదని ఏప్రిల్ 7న మహాప్రదర్శన ద్వారా గుణపాఠం చెబుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య హెచ్చరించారు. బుధవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పులివెందుల జన్మభూమిలో ఎక్కడ ప్రశ్నిస్తారో, ఉక్కు ఉద్యమంపై నిలదీస్తారో తెలుసుకొని ముందస్తుగా పోలీసులచే ఉక్కు పాదాలతో అక్రమంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం, ఉపాధ్యక్షుడు వెంకటరాములను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. విభజన చట్టంలో ఆమోదించిన ఉక్కు నిర్మాణానికి తమ నాయకులందరు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్ష ఉద్యమాలను పరిగణలోకి తీసుకోవాలని తక్షణం నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్‌చేశారు. 5వ విడత జన్మభూమిలో దరఖాస్తులు చేసుకున్న వారికి ఏం చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలోజిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని రిమ్స్‌ను ఎయిమ్స్ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని, మూతపడిన పరిశ్రమను తెరిపిస్తామని, ఇళ్లు కట్టిస్తామన్న హామీలు ఎక్కడున్నాయో ప్రజలకు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కేసీబాదుల్లా పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో మూడోఫేజ్ కరెంట్‌ను ఏర్పాటు చేయాలి

కడప రూరల్, జనవరి 3 మనం న్యూస్ : నిత్యం కరెంట్ దాగుడు మూతలు అరికట్టాలని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవద్దని సీకేదిన్నె ఏపీట్రాన్స్‌కో ఏఈకి రాయలసీమకమ్యూనిస్టు నగర కార్యవర్గ సభ్యుడు ప్రసాద్‌వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఏడీని కలిసి వినతిపత్రం సమర్పించారు. శివారు ప్రాంతమైన 15వ డివిజన్ ఇందిరానగర్ ఏర్పడి 20సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ విద్యుత్ కష్టాలు తీరలేదన్నారు. ప్రారంభంలో వేసిన ట్రాన్స్‌ఫార్మర్లు నేటికీ దర్శనమిస్తోందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కుటుంబాలకు ప్రస్తుతం విడుదల చేస్తున్న విద్యుత్ సరిపోలేదన్నారు. ఏదో సమస్య ఏర్పడుతోందని అధికంగా ఫీజులు చెల్లించి చదువుతున్న విద్యార్థులకు కరెంట్ సమస్య వేధిస్తోందన్నారు. రానున్న పరీక్ష కాలం కావున వెంటనే మూడోఫేజ్ విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి సక్రమంగా అన్ని గృహాలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన ఏఈ ఈ సమస్య తన దృష్టిలో వుందన్నారు. కరెంటు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు ప్రసాద్ తెలిపారు.

సావిత్రి బాయి పూలే సేవలు మరువలేనివి

కడప సిటీ, జనవరి 3 మనం న్యూస్ : భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని, డిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యస్.చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు ఓబయ్య పేర్కొన్నారు. బుధవారం కడప జిల్లా డిఎస్పీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పట్లో మహిళలకు చదువు పూర్తిగా నిషిద్ధమన్నారు. అయినప్పటికీ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావ్ పూలే ఇచ్చిన స్ఫూర్తితో ఎందరో మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దిందన్నారు. సావిత్రి బాయి అప్పట్లో ముందడుగు వేయకుండా ఉంటే నేడు మహిళలు విద్యాపరంగా అన్ని రంగాల్లోనూ ఇంత పురోభివృద్ధి సాధించేవారు కాదన్నారు. సావిత్రి బాయిని ఆదర్శంగా తీసుకుని మహిళలు మహిళా సాధికారత దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నగర అధ్యక్షులు దేవ, రాము, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి లక్ష్యం

కడప రూరల్, జనవరి 3 మనం న్యూస్ : ప్రజా సమస్యలు పరిష్కరించడమే జన్మభూమి మాఊరు లక్ష్యమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నౌమాన్ అన్నారు. బుధవారం 2వ డివిజన్‌లోని దేవునికడప, 42వ డివిజన్, 12వ డివిజన్లలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అర్హులై అనుమతి పొందిన వారికి రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు. చిన్నారులకు అన్నప్రాసనం, మహిళలకు సీమంతం కార్యక్రమం జరిగాయి. టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్‌బాబు, నగర అధ్యక్షుడు జిలానీబాష, కార్యదర్శి రాయల్‌కరీ ముల్లా, దేశం నాయకులు బాలక్రిష్ణయాదవ్, అబిద్‌ఖాన్, బుఖారి, వజీద్, ప్రసాద్, శివ, రఫీ, కరీంబాబా, సుబ్బలక్షుమ్మ, శ్రీనివాసులరెడ్డి, కరీముల్లాఖాన్‌పాల్గొన్నారు.

ఉచితంగా కార్పొరేట్ విద్య




కడప ఎడ్యుకేషన్,జనవరి3,మనంన్యూస్ :ఫౌండేషన్ ఫర్ ఎకనామిక్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జూనియర్ కాలేజీ 'హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్'లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ క్యాలెండర్‌ను కడప ఉపవిద్యాశాఖాధికారి జిలానీ బాష, నగరపాలక విద్యాశాఖాధికారి సుబ్బారెడ్డిలు విడుదల చేశారు. ఉదయం చాన్‌బాష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిలానీ బాష మాట్లాడుతూ ఉచితంగా ఇంటర్‌స్థాయిలోకార్పొరేట్ విద్య, హాస్టల్‌తోపాటు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగ సంస్థఇన్‌ఛార్జ్ చాన్‌బాష మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ బాలురు (పదోతరగతి చదువుతున్న వారు) తమ పేర్లు ఈ నెల 25లోగా నమోదు చేసుకోవాలని వివరాలకు 9441988697, 9866556854ను సంప్రదించాలన్నారు. ఉచిత విద్యకోసం ప్రవేశ పరీక్ష ప్రొద్దుటూరు, రాయచోటిలో ఈ నెల 28న కడపలో ఫిబ్రవరి4న నిర్వహిస్తామన్నారు.

తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం



తిరుమల, జనవరి 03, మనం న్యూస్ః తిరుమల శ్రీవారి ఆలయంలో బుధవారం ప్రణయ కలహోత్సవం కనుల పండుగగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్వం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. అలాగే అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరపున జియ్యంగారు పూల చెండ్లతో వేటకు వెళ్లి వచ్చిన స్వామివారిని మూడుసార్లు విసురుకున్నారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నింద – స్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ సందర్భంగా ఆలయంలో వసంతోత్సవాన్ని తితిదే రద్దు చేసింది.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో కోదండరామారావు, పేష్కార్ రమేష్‌బాబు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనవరి 5న డయల్ యువర్ ఈవో



తిరుమల, జనవరి 03, మనంన్యూస్ః ప్రతినెలా మొదటి శుక్రవారం తిరుమ లలోని అన్నమయ్య భవనంలో ఉదయం 8.30 గం॥ నుండి ఉదయం 9.30 గం॥ల నడుమ నిర్వహించే డయల్ యువర్ ఈవో కార్యక్రమం జనవరి 5వ తేదీన జరుగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్ గారికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చును.

పథకాలేమో కేంద్రానివి.. పేరు తెలుగుదేశానికా

–రాష్ట్ర ప్రభత్వంపై ధ్వజమెత్తిన సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

ఆత్మకూరు,మనం న్యూస్, జనవరి 03ఃమండల కేంద్రమైన ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో రాష్ట్ర పతి రామ్‌నాథ్ గోవింద్, ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానివని, పొగడ్తలన్నీ రాష్ట్ర ప్రభుత్వానివని అన్నారు. టీడీపీ ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. దాదాపు 109 సంక్షేమ పథకాలను కేంద్రప్రభుత్వం విడుదల చేసిందని, వాటికి కోట్లాది రూపాయల నిధులు ఇచ్చి అమలు చేస్తుంటే, అది రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటున్నదని అన్నారు. ఈ పథకాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానివే అని వారు చెప్పుకుంటున్నారని, ఎక్కడా నరేంద్రమోడీ పేరు కాని, బిజెపి పేరు కాని కనపడలేదని, పేద ప్రజలన మోసం చేస్తున్నారని అన్నారు.



జన్మ భూమి కమిటీలలో బీజేపీ నాయకుల పేరు ఒక్కటి కూడా లేదని అన్నారు. సొమ్ము కేంద్ర ప్రభుత్వానిది, సోకు రాష్ట్ర ప్రభుత్వానిది అన్నట్లుగా వ్యవహరిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిజెపి నాయకులను కలుపుకొని పోవడం లేదని, ఇది పద్ధతి కాదని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎల్ఇడి బల్బులు, రైతులకు మోటార్లు, 24 గంటలు రైతులకు విద్యుత్... ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులేనని అన్నారు. గ్రామాలలో వేస్తున్న సిమెంటు రోడ్లకు కేంద్రప్రభుత్వమే నిధులు సమకూరుస్తున్నదని, రైతు రథాలకు కేంద్ర ప్రభుత్వమే సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. పశువులకు ఇచ్చే బీమా పథకం కాని, రైతులకు ఇచ్చే బీమా పథకం కాని, జన్‌ధన్ పథకం కాని, బ్యాంకుల ద్వారా రుణాలు కాని...ఇవన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇస్తున్నదన్నారు. ఈ పథకాలన్నింటినీ తాము ఇస్తున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఆత్మకూరు డివిజన్‌లో మరుగుదొడ్ల నిర్మాణం, నీరు–చెట్టు పథకంలు అవినీతి మయంగా మారాయని, వీటిపై సమగ్ర నివేదికను కలెక్టర్‌కు ఇచ్చామన్నారు. అవినీతిని బిజెపి తరిమి కొడుతుందని, ఎక్కడా అవినీతిని ఉపేక్షించేది లేదని అన్నారు. ఆత్మకూరు డివిజన్‌లో కరువు తాండవిస్తుంటే ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెర చి, ఏఏ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నది, రాష్ట్ర ప్రభుత్వం ఏ నిధులు ఇస్తున్నదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత వుందని అన్నారు. అనం తరం ఎంఆర్‌ఓ కార్యాలయంలో భారత ప్రధాని, భారత రాష్ట్రపతిల చిత్ర పటాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ బాపిరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



తిరుమల, జనవరి 03, మనం న్యూస్ః శ్రీవేంకటేశ్వరస్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి ప్రారంభ దర్శనంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు నారాయణస్వామి, చిత్తూరు జిల్లా ఎస్పీ రాజశేఖర్ బాబులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లను చేపట్టారు.



చంద్రన్న కానుకలు పంపిణీ

శ్రీకాళహస్తి టౌన్ ,జనవరి3, మనం న్యూస్ః శ్రీకాళహస్తి మున్సిపాల్టీలోని 11,13,33 వార్డుల్లో మున్సిపల్ ఇన్‌చార్జి ఛైర్మన్ ముత్యాల పార్ధసారధి ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందరేంగా పార్ధసారధి మాట్లాడుతూ సంక్రాంతిని ప్రతి పేదకుంటుంలోనూ పండుగ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్రాంతి చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై అన్ని వర్గాల ప్రజలు సంత ప్తితో ఉన్నట్లు చెప్పారు

